బాలాంత్రపు రజనీకాంతరావు గారు రచించిన
"ఆంధ్ర వాగ్గేయకారుల చరిత్రము" నుంచి

## తూము నరసింహ దాసు

రామదాసును గురించి చెప్పుకొన్న అధ్యాయంలో గుంటూరు నుంచి దేశయాత్ర చేసుకొంటూ భద్రాచలం వెళ్లి అక్కడ శ్రీరామచంద్రమూర్తికి కైంకర్యాలు చేయించిన రాజా తూము నరసింహదాసు అనే వాగ్గేయకారుని గురించి కొద్దిగా చెప్పుకొన్నాము. అచ్చయ మంత్రి, వెంకమ్మ అనేవారు ఈయన తల్లిదండ్రులు. గుంటూరు వాస్తవ్యులు. ఈయన త్యాగరాజస్వామికి సమకాలీనుడు. ఆంధ్ర సంస్కృత సాహిత్యాలలోను, సంగీతంలోను పాండిత్యం సంపాదించిన ఈయన గుంటూరులో డివిజన్ కొలువులో లౌకికోద్యోగియై ఉన్నా, పారమార్థిక చింతతో భద్రాచలం సీతారాములయెడ భక్తి కలిగి, భక్తి ప్రబోధకాలైన భజన కీర్తన లెన్నో రచించాడు. ఈ కీర్తనలలో రామభక్తి, పరమార్థ చింతా, వేదాంత తత్త్వమూ కలవి మాత్రమేగాక, సీతారాములకు భక్తితో, సంకీర్తన కైంకర్యానికి ఉపయోగించే ఉత్సవ సంప్రదాయ కృతులైన మేలు కొలుపులు, హెచ్చరికలు, లాలి పాటలు, మంగళహారతులు కూడా ఉన్నవి. ఈ కీర్తనలు ఆంధ్రదేశమంతటా భజనకూటముల వారి నోళ్లలోను, ఆ సంప్రదాయముగల యిళ్లలోను, చిరకాలం నుంచి వినబడుతూ ఉన్నవే.

1. సౌరాష్ట్రం — భజనచేసే విధము తెలియండి జనులారా మీరు
   నిజము గనుగొని మోదమందండి
2. మధ్యమావతి — రామనామామృతమే నీకు రక్షకం బనుకోవే మనసా
3. యదుకులకాంభోజి — ఎందుకే యీ వట్టి బాధలు నీకెందుకే
   ఎందుకే బాధలజెందుచు నుండెద వందముగా
   ముకుంద వరదయనవు
4. యదుకులకాంభోజి — సెలవా మాకిక సెలవా రామయ్య
   సెలవా మాకిక శరణాగతవరభరణా
   భవతరణా రామయ్య
5. యమునాకల్యాణి — కావేటిరంగా నను గావవేరా
   కావేటిరంగ నను గావుమనుచు వేడ
   రా వేమి సేతురా రాకుమారా
6. తోడి — వందన మిదె శ్రీరంగా
7. యదుకులకాంభోజి — కరుణ యేదిరా రంగయ్య
8. రేగుప్తి — రంగని సేవింపగలిగె నమ్మా
9. శహాన — వరదుని గంటినీ - కంచి వరదుని గంటినీ
10. రీతిగౌళ — రామసహాయ మెన్నటికో
11. కానడ — చెలియా శ్రీరామచంద్రుని సేవజేతమా

నరసింహదాసు సకుటుంబంగా భక్తులైన మిత్ర బృందంతో సహా దక్షిణ దేశంలోని పుణ్యక్షేత్రాలన్నీ యాత్రచేస్తూ, శ్రీరంగమూ, కంచీ దర్శించి, అక్కడి దేవుళ్లపై కీర్తనలు పాడాడు. చెన్నపట్నం వచ్చి పార్థసారథిస్వామిని దర్శించి, అప్పుడు తిరువొత్తియూరులో వీణ కుప్పయ్యగా రింటిలో బసచేసిన త్యాగరాజస్వామిని దర్శించి ఆయన సంకీర్తనలను విని, అద్భుతానంద పరవశుడై తాను ఆయన ఘనతను ప్రశంసిస్తూ పద్యాలు చదివాడట. అక్కడ నుంచి నెల్లూరు వెళ్లి రంగనాథుని సేవించి ఆ తర్వాత వరద రామదాసనే మరొక భక్త వాగ్గేయకారుని తోడుచేసుకొని భద్రాచలం వెళ్లాడు. అక్కడ కొన్నాళ్లు స్థిరనివాసం ఏర్పరచుకొని సీతారాములపైన నిత్యోత్సవ సంకీర్తనలు రచించి పాడుతూండేవారు. అప్పటి నైజామును కలసికొని, ఆదివరకు గోపన్నగారు తానీషావారి సమ్మతిపైని భద్రాచల రాముల నిత్యకైంకర్యానికై యిచ్చిన దాన శాసనం దుష్టులెవరో చెక్కి వేసినదానిని తిరిగి వ్రాయించి, నైజాము చేత తిరిగి రాములవారికి కైంకర్యాలకూ, నిత్యోత్సవాలకూ గాను వార్షికాలు ఏర్పాటు చేయించారు. నరసింహదాసుగారూ, వరద రామదాసుగారూ చాలాకాలం భద్రాచలంలో ఉండి నిత్య సంకీర్తనలతో రాములవారిని సేవించుకొని, అక్కడే రాములవారిలో ఐక్యం పొందారని, తూము నరసింహదాసు చరిత్ర అనే హరికథ వల్ల మనకు తెలుస్తోంది. ఇందులో చాలా సంకీర్తనలు నరసింహదాసుల రచనలే. 'తూము నరసింహదాస' అనే ముద్ర, ఆ కీర్తనలలో కనిపిస్తూంది. నరసింహదాసుగారి సహచరులైన వరద రామదాసుగారు కంచి వాస్తవ్యులు. రామాంకితంగాను వరదరాజాంకితంగాను భక్తి కీర్తనలు వ్రాసినారు. రామదాసును గురించిన అధ్యాయంలోను, త్యాగరాజును గురించిన అధ్యాయంలోను నరసింహదాసు గారి గురించి యిదివరకే ప్రస్తావించుకొన్నాము.

తూము నరసింహదాసు : పరిచయము

అకారాది సూచిక


| | |
|---|---|
| చూడగల్గెను రాముని సుందరరూపము | ఆరాణ - ఆది |
| రక్షకుఁడౌ నీవు గలిగియుండఁగ మాకు - రామరామ భయ మేలనే | అసావేరి - అట |
| ధన్యుడనైతి నీ - దర్శనమున రామ - దాసుఁడనఁగ నేటికి | అసావేరి - ఆది |
| చెలియ శ్రీరామచంద్రుని సేవ జేతామా | ఆనందభైరవి (కన్నడ) - ఆది |
| హరి నామొర విని రావదేమి శ్రీహరి నామొర విని రావదేమి | ఆనందభైరవి - అట |
| పూజ సేయుచునుండరే శ్రీరాముని | ఆనందభైరవి - ఆది |
| భద్రాద్రికి నిదుగో మేము పయనమైతిమి రామ | ఆనందభైరవి - ఆది |
| చూడ వేడుకాయెనే సుందరాకారుని ముద్దుమోము | ఆనందభైరవి - చాపు |
| నాపాలిభాగ్య మేమందు రఘునాథుడు కనుపించె ముందు | ఆనందభైరవి - చాపు |
| నిద్రాముద్రాంకితమైన కన్నుల నీటుఁ జూడ గల్గెను | ఆనందభైరవి - చాపు |
| నమ్మిన నిన్నే నమ్మవలె రఘునాయక నీతోడు | ఆరభి - ఆది |
| అవధరింపుమీ రామ - అవధరింపుమీ | ఆరభి - జంపె |
| రామా యని మిమ్ము దలచని యానోరు - రాతి రోలనవలెను | ఆహిరి (ధన్యాసి) - చాపు |
| రామ భద్రాద్రిధామా శరణన్న నేటిది మేరా | ఆహిరి - చాపు |
| రామనామమే జీవనము - భక్తావనము పతితపావనము | కమాసు - ఆది / కాంభోజి - అట |
| ఉయ్యాలో జంపాలోఁ మాయొప్పులకుప్పకి | కల్యాణి - అట |
| రామరామ యంటే నీ సొమ్మిక యేమి తక్కునోనే | కల్యాణి - ఆది |
| ఇందువదన కంటివే యీసభతీరు - యెందైన మును వింటిమే | కల్యాణి - త్రిపుట (ఆది) |
| సదయుడవని నిన్ను బదిపడి వేడ నీ హృదయము కరుగదేమి | కల్యాణి - త్రిపుట (అట) |
| పాహి శ్రీరఘునాయకా భక్తజనపాల నను బాయకా పాహి శ్రీరఘువీర | కల్యాణి - త్రిపుట |
| చల్లరె రామునిపై పూలు చల్లరే | కాంభోజి - అట |
| చూడరె మీరు సుదతులార - చూడరె మీరు | కాంభోజి - అట |
| అరుదైన రత్న సింహాసన మందుఁ గొలువాయె శ్రీరఘురాముఁడు | కాంభోజి - ఆది |
| ఎంతో రమ్యమై యున్నది - రాములభవన | కాంభోజి - ఆది |
| రాముని నమ్మితి నా దేహము స్వామి కమ్మితి | కాంభోజి - ఆది |
| కట్టి వేయగదరే శ్రీరాముల గట్టిగ మదిలోనను | కాంభోజి - చాపు |
| కపురంపు విడెము లివిగోను, రామ, కరుణ జేకొనుము మ్రొక్కెను | కాఫి - అట |
| విరిబంతులాటలు చూడరే మనవెలది సీతాపతిని వేడరే | కాఫి - అట |
| దొరవలె గూరుచున్నాఁడు భద్రగిరి నాథు డితఁ డేమొ చూడు | కాఫి - అట (భైరవి - ఆది) |

| | |
|---|---|
| రామనామామృతమే నీకు - రక్షకం బనుకోవె మనసా | కీరవాణి - ఆది / మధ్యమావతి - అట |
| సీతారామయ్య వైకుంఠమునకు బోవుచున్నాము రామ | కేదార - ఆది |
| నారాయణ నారాయణ నారాయణ హరే | కేదార - రూపక |
| పూజ చేతాము రారె శ్రీరాముల | కేదారగౌళ - చాపు |
| శ్రీమానస నవకైరవసోమా రిపుభీమా | కేదారగౌళ - రూపక |
| శ్రీరామ జయరామా - శ్రీసీతామనోరామా! కారుణ్యగుణధామా కౌసల్యరామా | ఘూర్జరి (శంకరాభరణము) - ఆది |
| కోసలాధీశ పంక్తిరథకృత పూర్వసుకృతఫల | చూర్ణిక |
| నిస్తుల వజ్రోపలస్థగిత శాత కుంభ | చూర్ణిక |
| శ్రీమజ్జయవిజయ వైనతేయాంజనేయ నిలయా కృత | చూర్ణిక |
| శ్రీమద్భూమిసుతామనః కుశేశయ దివాకరం | చూర్ణిక |
| శ్రీమత్సమస్త భూపాలజాల సుందరీసందోహసుందర | చూర్ణిక |
| వందన మిదె శ్రీరంగ నీకు వందన మిదె | తోడి (శహన) - ఆది |
| రామరామ యనవైతివి | దేశాక్షి - అట |
| పాహిమాం కృపానిధే - పరమపురుష శ్రీహరే | దేశీయ - ఏక |
| దంతధావనముఁ దడయ కవధరింపుము దశరథ నృపనందనా, భక్తచందనా | ద్విజావంతీ (దర్బారు) - చాపు |
| భామామణులారా మీరు పయనమై రారె | ధన్యాసి - ఆది |
| దర్శన మదిగో భద్రాచల దర్శన మదిగో | ధన్యాసి - రూపక (అట) |
| లాలి శ్రీభద్రాచలేశ జయలాలి | నవరోజు - అట |
| జోలపాట | నవరోజు |
| సీతామనోహర పాహి మాం రామ - | నాట - ఆది (జంఝాటి) |
| నమోఽస్తు తే రఘునాయక! నమోస్తు | నాట - ఆది |
| వందనమిదె ఓ గణనాథా - నీకు | నాట - ఏక |
| జయ జానకీరమణ - జయ విభీషణ శరణ | నాట - ఝంప |
| నీలనీరదగాత్రు నీరజదళనేత్రు నెన్నడు గనుగొందునో | నాటకురంజి - అట |
| ఏమిర దశరథరామా నన్నేటికి రక్షించ విది నీకు ప్రేమా | నాటకురంజి - చాపు |
| నిను నమ్మియున్నవాడను | నాదనామక్రియ - ఆది |
| పాహి పాహి మాం రామ - పాహి పాహి మాం | నాదనామక్రియ - ఆది |
| ఏవ రేమన్నారురా రాఘవ - నిన్నెవ రేమన్నారురా | నాదనామక్రియ - చాపు |
| నీరాజన హారతి | నీరాజన హారతి |
| రామ! నీవాడనుమీ - యిక నన్ను - బాముల బెట్టకుమీ! | పంతువరాళి - చాపు (హిందోళ) |
| ఇంచుకైన నభిమానము లేదా యిది సమయము గాదా | పున్నాగవరాళి - చాపు |
| దృష్టి తాకనేమో దివ్యమణులు చుట్టి ద్రిప్పి వెయ్యరె ప్రేమమీరను జగ | పున్నాగవరాళి - చాపు |
| ధన్యోహం జన గల్గెను నేడుగదా! | పూర్ణచంద్రిక - చాపు |

| | |
|---|---|
| చెలియతో పూబంతు లాడెనే మనసీతతో పూబంతు లాడెనే | బిలహారి - ఆట |
| మనుజాధముల వేడవలెనా - అవమానములకు నోర్వగలనా | బిలహారి - ఆట |
| భాగవతుల పాదరజము పైని జల్లుకోవలె | బిలహారి - ఆది |
| కాచి ప్రోచిన మంచిదే | బిలహారి - చాపు |
| నీమోము జూపినఁ జాలు - రామ - నిరతము మాకు వెయివేలు | బిలహారి - చాపు |
| భద్రాచలనిలయ మాం పాలయ పావనబిరుదే దయ నీదయ | బిలహారి - చాపు |
| శరణాగత పోషణా దాసర్తిత | బిలహారి - చాపు |
| ఇటువంటిసేవ మన, కెందైనఁ గలుగునా | బిలహారి - రూపక |
| నోరూరు గదవె శ్రీరాముని దలచిన నోరూరు గదవె | బిలహారి - రూపక |
| లేర నాపాలి శ్రీవీరరాఘవ లోకాధార మాధవ శౌరి లేరా | భూపాల - ఆట |
| మేలుకో సుగుణాలవాల జానకిలోల భక్తపాల నిదుర మేలుకో | భూపాల |
| అపరాధి నపరాధిని రామయ్య, నే | భైరవి - ఆట |
| కోదండపాణి యదుగో! కోదండపాణి యదుగో! | భైరవి - ఆది |
| స్వామి నా మొర వినకున్నావేమి - రామస్వామి | భైరవి - ఆది |
| మంగళం రాధా భుజంగాయ వరవల్లి | భైరవి - జంపె |
| పుట్టఁగానే సెలవా - యీ భువిలోన - | భైరవి - త్రిపుట |
| కలడో లేడో - శ్రీరాముడు - గలడో లేడో | మధ్యమావతి - ఆట |
| సెలవా మాకు సెలవా | మధ్యమావతి - ఆట |
| స్వారి వెడలెను - రాముఁడు స్వారి వెడలెను | మధ్యమావతి - ఆది (చాపు) |
| కర్పూర హారతు లివ్వరే, శ్రీరాములకు | మధ్యమావతి - ఆది |
| చూచి సేవింతము రారే -శ్రీరాములను - జూచి సేవింతము రారే | మధ్యమావతి - ఆది |
| జయమంగళం నిత్య శుభమంగళం - మాతల్లి సీతమ్మకు | మధ్యమావతి - ఆది |
| దయానిధే! దయ యేదె రామ! | మధ్యమావతి - ఆది |
| నేడుగదా నా జన్మ సఫలముగ - నిన్ను జూడగంటి | మధ్యమావతి - ఆది |
| ఎందు కలిగినావు దెల్పరా రఘునందన నీ వెందు కలిగినావు దెల్పరా | మధ్యమావతి - చాపు |
| రామా నీదయ రాదా పూర్ణకామా నీమది లేదా | మాంజి - ఆది |
| ఏమి తోచ దేమి యుపాయమె రామయ్య నా | మారువ - ఆట |
| రామనామపంజరమే యుల్లాయెను - రమణులార చూడరె | మారువ - ఆట |
| నిద్దుర బుచ్చరే శ్రీరాముని నిద్దుర బుచ్చరే | ముఖారి - ఆట |
| పూజ సేయరే బంగరుపూల, పూజసేయరే | ముఖారి - ఆట |
| పరాకు | ముఖారి - ఆది |
| రారా రఘునందన బిలిచినఁ బల్కవేర భక్తచందనా | ముఖారి - ఆది |
| నిదుర బోనియవె రాముని! సీతమ్మ నీవు! నిదురబోనియవె రాముని! | ముఖారి - ఏక |
| హెచ్చరికై యుండుడీ దిక్పతులార | మోహన - చాపు |

| | |
|---|---|
| జాగేల పొందెదరు సఖియలారా మీరు | మోహన - రూపక |
| సెలవా మాకిక - సెలవా రామయ్య | యదుకుల కాంభోజి - చాపు |
| రామ రామా యన నోరు రాదటే - ఓ మనసా! | యదుకులకాంభోజి (ఆనందభైరవి) - ఆది |
| కుశలమా భద్రాచల నిలయుడు | యదుకులకాంభోజి (కన్నడ) - ఆది |
| ఆరగించవయ్య రాఘవ అతివతోడను నేరములెంచక | యదుకులకాంభోజి - అట |
| చాలదా రాములసేవ దొరికిన చాలదా - రంగసేవ దొరికిన జాలదా | యదుకులకాంభోజి - అట |
| విద్దుర బుచ్చవే రాముని నీవు మంచి సుద్దులు చెప్పవే భామిని | యదుకులకాంభోజి - అట |
| ఇదిగదా సుదినమునకు మూలము ఇదిగదా | యదుకులకాంభోజి - ఆది |
| ఎందుకే యీవట్టి బాధలు - నీకెందుకే ఎందుకే బాధలఁ | యదుకులకాంభోజి - ఆది |
| కరుణ యేదిరా రంగయ్యా నీ | యదుకులకాంభోజి - ఆది |
| పదరే సఖియలార మీరు పదరే చూతాము | యదుకులకాంభోజి - ఆది |
| మనసా నీకీ దురభిమాన మేలనే | యదుకులకాంభోజి - ఆది |
| శరణు భద్రశైల నాయకా - కావు కావు | యదుకులకాంభోజి - ఆది |
| కావేటిరంగా నను కానవేరా | యమునాకల్యాణి (సింధుభైరవి) - ఏక |
| నారాయణ శ్రీమన్నారాయణ | యమునాకల్యాణి - ఆది |
| రామ యిందాక యెందు బోయినావురా | యమునాకల్యాణి - ఆది |
| శ్రీరామ జయరామ శ్రీసీతారామ | రూపక |
| రంగని సేవింపఁ గలిగెనమ్మ - వయ్యారి మోహాన | రేగుప్తి (మోహాన) - ఆది |
| రామరామ యందునో అప్పుడు వట్టి పామరమున నుందునో | రేగుప్తి - అట |
| ఏమఱకుమీ మనసా - శ్రీరాముని - | రేగుప్తి - ఆది |
| పోరే మీ యిండ్లకు ప్రొద్దునలేచి | వరాళి - చాపు |
| రామసహాయ మెన్నటికో - భక్త | వరాళి - రూపక (అట) |
| అదిగో భద్రాద్రి - గౌతమి | వరాళి - ఆది |
| నిన్ను జూచుభాగ్యము నా కన్నుల కెన్నటికో! రామ | శంకరాభరణము (సారంగ) - ఆది |
| పవళింప వేంచేయ సమయము రామ | శంకరాభరణము - అట |
| రామరామా యనవె - ఓమనసా శ్రీరామరామా యనవే | శంకరాభరణము - అట |
| రామా నీ వెందున్నవాడవో భక్తరాజి రక్షణమును బూనవో | శంకరాభరణము - అట |
| ఏమరకుమి మనసా - రఘురాముని - | శంకరాభరణము - ఆది |
| నమోనమో దాశరథే నమోనమో | శంకరాభరణము - ఆది |
| సందడి సేయవలదు రాకుహే! సుందరులార! | శంకరాభరణము - ఏక |
| దారిద్ర్యుడని మా - సదనమునకు రావేమో తగునా జగన్నాథా | శంకరాభరణము - చాపు |
| వరదునిఁ గంటినీ - కంచి వరదునిఁ గంటినీ | శహాన - ఆది (అట) |
| వినవే శ్రీరాముని కథలు - నోట | శహాన - ఆది / సౌరాష్ట్ర - ఆది (అట) |

| | |
|---|---|
| వనజబాంధవ వంశ - వార్ధిసోముని రఘువరుని జూతము రారె | శుద్ధసావేరి - ఆట |
| పవళించెనమ్మా! శ్రీరాములు! పవళించెనమ్మా! | శ్రీ - ఆట (చాపు) |
| పవళింపవయ్యా! రామయ్య! పవళింపవయ్యా! | శ్రీ - ఆట |
| నేడు గదా రఘురాముని పదములు చూడగల్గె మనకు చూడఁ | సావేరి - ఆది |
| పయనమై యున్నాను శ్రీరాముల పాదసన్నిధికి | సురట - ఆట |
| ఇంతనెనరు గలిగిన దైవము లేక నెవ్వరు ఓరామా | సురట - ఆది |
| అంగజజనక సారంగనయన నీకు మంగళం జయమంగళం | సురట - జాల్వ |
| దాశరథితోడ సరిదైవ మేదే - మన - | సురటి - ఆది / జంగల - ఆట |
| పోయివత్తు నటవే - ఓ జననీ - పోయివత్తు నటవే | సురటి - ఆది |
| నీకు నాకు దంటలే శ్రీరామ - నిన్ను విడిచిపోనులే | సురటి - చాపు |
| ఇంకా సంసారముతోఁ బొందేలా - శ్రీరాముని దలచక | సౌరాష్ట్ర - ఆది |
| ఏదిరా నీదయ రాద నాపై | సౌరాష్ట్ర - ఆది |
| భజనఁజేసే విధము తెలియండి - జనులార మీరు | సౌరాష్ట్ర - రూపక (ఆట) |

ఆఠాణ - ఆది

పల్లవి:

చూడగల్గెను రాముని సుందరరూపము
వేడుకలర శ్రీభద్రాద్రి విభుని రాఘవప్రభుని నేడు

చరణము(లు):

కఱకు బంగారుమకుటము - మెఱయు కస్తూరితిలకము
సరసమైన బొమలు కరుణ - గుఱియు కన్దోయి గలుగువానిని

ఇందువదనమందు సుందర మందహాసము మెఱయఁగ
నందమైన వెడదయురమునందు ముత్యపు సరులు గలవాని

నీలనీరదదేహము మేలి పసిడిచేలము
చాలభక్తజనులఁ బ్రోవజాలు పదములు గలుగు స్వామిని

రత్న మంటపమందు సీతారమణి వామాంకమందు నెంతో
యత్నముగా మెఱయు మ మ్మేలు యినకులాంబుధిసోముని రాముని

ఇరుగడలఁ జామరము లిడఁగ వరుస ముత్యాల గొడుగు లడర
నరసింహదాసు డెదుటఁ జేయు నాట్య మవధరించు స్వామిని

ఆసావేరి - అట

పల్లవి:

రక్షకుఁడౌ నీవు గలిగియుండఁగ మాకు - రామరామ భయ మేలనే
పక్షివాహన జగద్రక్షక నే నీ కటాక్షమే గోరితి మోక్షదాయక రామ

చరణము(లు):

అరిషడ్వర్గములచే నదరి బెదరి పరుల - నాశ్రయించఁగ మాకేలను
మరుగులేని రామమంత్ర మనే పం -
జరము గలుగఁ జేసి జడియకు మని బ్రోచె

చెలగి యీ సంసార చక్రమునను దగిలి - సొలసి వేసార మాకేలను
అలసులైనవారి నన్యాయముగఁ జేరి
కలవరమంద మాకేలను

మేర లేని సంసారవారిధిలోనఁ - జేరి మునుగ మాకేలను
కోరి భద్రశైల కూటవాసుని జేరి
నారసింహదాసుఁడని యున్న నాకిక

ఆసావేరి - ఆది

పల్లవి:

ధన్యుడనైతి మీ - దర్శనమున రామ - దాసుఁడనఁగ నేటికి
అన్యుల వేడ నే నాసఁజేయక యా - పన్నరక్షణ నిన్నె - సన్నుతి సేయుచు

చరణము(లు):

ముందు మీ శ్రీపాద - మందున్నయందియ - లందముతో మ్రోయఁగ -
సుందరమగు ముచికుందవరద రఘు -
నందన పదయుగ - మందు మనసుఁ జేర్చి

నిడుదలైన మీ తొడలపై కడువేడ్క - పుడమితనయ యుండఁగ
అడుగునకు మీ - రిడు పదపద్మము -
లెడసేయక మదిఁ - దడయక సేవించి

సరసముగను శ్రీ - వరభద్రాచలమె మీ - కిరవుగనుండి నేడు
వరదుఁడవై తూము - నరసింహదాసుని -
నరసి ప్రోచెదు రఘు - వరుని కరుణచే

ఆనందభైరవి (కన్నడ) - ఆది

పల్లవి:

చెలియ శ్రీరామచంద్రుని సేవ జేతామా
మన కరవుదీఱ రాములతోడఁ గలసి యుందామా

చరణము(లు):

భక్తజనులతోడ గూడి పాడుచుందామా, యొక
యుక్తిలోనె ముక్తికాంతమెప్పు గందామా

అఘములన్ని పారజిమ్మి సుఖము గందామా, మన
రఘుకులాబ్ధిసోము నిందు రా రమ్మందామా

సాధుజనవాదుఁడని చాటుచుందామా, జగ
న్నాథుఁ డితడని మదిలో నమ్మియుందామా

భద్రాచలేశుని పాదముఁ బట్టుకుందామా, పట్టి
భద్రముగ మదిలోనఁ బెట్టుకుందామా

దాసవైరులతోఁ బొందుఁ బాసియుందామా, మనము
డాసి తూము నారసింహుని వాసిఁ గందామా

ఆనందభైరవి - ఆట

పల్లవి

హరి నామొర విని రావదేమి శ్రీహరి నామొర విని రావదేమి
భద్రగిరి దూరంబని మరచియున్నావో

చరణము(లు)

కరిరాజు నీకు చుట్టమా వాని
మొర విని వేగ మకరిని ద్రుంపవా

దిక్కువుగాక మాకెవరు యింత
అరయు చుండినవైరు లరసి వీరుదురు

వెఱవకుమని పల్కరాదా తూము
నరసింహదాసపోషక దయ లేదా

ఆనందభైరవి - ఆది

పల్లవి:

పూజ సేయుచునుండరే శ్రీరాముని

అనుపల్లవి:

పూజసేయరె హృత్సరోజ పీఠమునందు
రాజకుమారుడౌ రఘుకులోత్తంసుని

చరణము(లు):

గంధపుష్పములచే గడువేడ్కతో భవ
బంధవిమోచను పదపద్మములయందు

పురిమించి ముత్యాల సరములు మెడనిండ
ధరియించి నిరతము గుఱిగా మానసమున

ధూపదీపము లిచ్చి గోపాలదేవుని
ప్రాపే నమ్మితిమని యోపికతో మీరు

మంచి మీగడపాలు పంచదారయుఁ గూర్చి
మించినభక్తి నర్చించి శ్రీరాముని

భరితమౌ భద్రాద్రిపురమున నెలకొన్న
శరణాగతత్రాణ బిరుదు గల్గినస్వామి

హరిహరులకు దాసుండనగ బరగి తూము
నరసింహదాసు నేమరకుండుస్వామిని

ఆనందభైరవి - ఆది

పల్లవి:

భద్రాద్రికి నిదుగో మేము పయనమైతిమి రామ
భద్రుని సేవించుమార్గ పదవి గంటిమి

చరణము(లు):

వినయముతో భక్తులకు విన్నవించితి మీరు
చనుమని యాజ్ఞసేయుటకు సంచలింపుచు

ఎందుఁజూచిన సుఖము యింతైన లేదు, గో
విందునిఁ గొలిచిన ఫలమెందు సరిరాదు

చిన్ననాటినుండి ద్రోహము లెన్నో చేసితి నా
పన్నరక్షకుని దలచి యన్ని బాసితి

భద్రాద్రివాసుడె మనకు భారకుడంటి నితర
క్షుద్రదైవములదిక్కుఁ జూడనని యుంటి

సారసనేత్రిరో భక్తిమీరి యుందము తూము
నారసింహపోషకునిఁ జేరి కందాము

ఆనందభైరవి - చాపు

పల్లవి:

చూడ వేడుకాయెనే సుందరాకారుని ముద్దుమోము

చరణము(లు):

చూడ వేడుకాయె భక్తి - తోడ సీతాకాంతు సన్నిధి
గూడి వేడుకపాటలు - బాడి యాడి కన్నులనిండ

చందురు గేరుమోమున - మందహాసముతోడ దాసుల
నందరిం బ్రోవదలచు గో - విందు సుందరమిందుఁ గన్నుల

తేటకస్తూరి తిలకము ల - లాటమందు మెఱయుభక్త
కోటి బ్రోచు శ్రీభద్ర - కుధరనిలయుని గన్నులనిండ

వాసి మిగుల భద్రశైల - వాసుఁ డెప్పుడు నారసింహ
దాస హృదయ కమలమున ని - వాసుఁడైన సొంపు గన్నుల

ఆనందభైరవి - చాపు

పల్లవి:

నాపాలిభాగ్య మేమందు రఘునాథుడు కనుపించె ముందు
పాపములెల్లను బాపె శ్రీరాముల - రూపము కనులకు రూఢిగ గనుపించె

చరణము(లు):

బొరసి బొరసి యున్నందుకు తం - బుర చిఱతలు బూనినందుకు
తఱుచైన యెండ మధ్యాహ్నవేళయని - వెఱవకబోయి కోవెల దూరినందుకు

మంచిసొమ్ముల దాల్చినాడు నవ - మన్మథ రూపమువాడు
యెంచగలేరు గౌరీశ వాగీశులు - మంచివారలకెల్ల మంచివాడు వాడు

వామాంకమున సీత యున్నది - రఘువరు నెడబాయని చిన్నది
సౌమిత్రి శరచాప సహితుడై యా - రామస్వామికి నగ్రభుజంబై యున్నవాడు

సకలాఘములు బయలురికెను - రామస్వామి సన్నిధిసేవ దొరకెను
అకలంకమైన చేలనలరు రాఘవుసాటి - కొకరైన గలరె యహోయని పిలిచెను

మునిజనులకు పెన్నిధానము రామ - మూర్తి భద్రాద్రి నివాసము
జనలోకమున నారసింహదాసుడను - పెరిగి దొడ్డపేరు పెట్టుకొన్నందుకు

ఆనందభైరవి - చాపు

పల్లవి:

నిద్రాముద్రాంకితమైన కన్నుల నీటుఁ జూడ గల్గెను

అనుపల్లవి:

భద్రాద్రి నిలయ నాపాలి దైవమ రామ
భద్ర సీతామనఃపద్మభృంగ నీదు

చరణము(లు):

తళుకు ముంగురులచేఁ దిలకము మెఱయగ
కలికిచూపులు గుల్కగా
వలనొప్పుగా చంద్రవదనమందున నవ్వు మొలకలెత్తగ
ముద్దు ముఱియుచుండెడు నీదు

మదనుని విల్లన మహిమ దీపించు నీ మంచి కన్బొమలతీరు
సదమలమైన నీ చక్కని చెక్కిళ్ళు మొదలు మేఘముబోలు
మృదుగాత్రమున నీదు

వరహేమ మకుట పావనకుండలంబులు వైజయంతికమాలలు
కఱుకు బంగరుచేలకాంతులు దీపింప
నరసింహదాసు డేమరక సేవించు నీ

ఆరభి - ఆది

పల్లవి:

నమ్మిన నిన్నే నమ్మవలె రఘునాయక నీతోడు
నెమ్మది నీవలెఁ బ్రోచెడు దొర లెమ్మిక మఱి లేడు
యిమ్మహి నీదాసునిగా నను బ్రహ్మ నిల్పినాడు
గ్రమ్ముకొనెడు నాపదలెల్లను బహుసమ్మతి తోడను జిమ్మెడి దొరవని

చరణము(లు):

మించి నే జేసితి దాసత్వము కొంచెమనక నేడు
యించుక నీకృప గలిగిన రాణించును యిదె చూడు
సంచితప్రారబ్ధంబుల నెల్లను కొంచెపఱచి చూడు
మించి యాఱు దాటిన పిమ్మట మది
నెంచరాని పద మొసగుదువట యిక

ముందుగ మీ పాదాబ్జములం దంది చూడగంటి
పొందుగ మీకథలే మది కానందముతో వింటి
సుందరరాములె గతి యని ముద మంది దెల్పుచుంటి
విందుగ మాయింటికి రమ్మని వందన మొనరించిన దయసేతువు

తిరముగ భద్రాచలమం దొక యిరవుచేసి మీరు
కలకాలము దాసుల బ్రోచుటకై బిరుదు పూనినారు
అరుదుగ నరసింహుని వెంటను మరిగి తిరిగినారు
కరుణను మాపాలిటి సీతావరుడ వనఁగ వెలసిన రఘురామ

ఆరభి - జాలువ

పల్లవి:

అవధరింపుమీ రామ - అవధరింపుమీ
అవలీలల చామరములు సేవక జను లేయుచున్నా

చరణము(లు):

రజత దండధారు లిదె పరాకు దెల్పుచున్నవార

వీణ గానరవము సేయుచు విబుధు లెదుట నిలిచియున్నా

నిన్ను గొలుచు వేడ్క జనము లున్నవార లెదుట నిలిచి

భద్రనగ సుధామ రామభద్ర నీరదశ్యామ

ఆశతోడ నారసింహదాసు డెపుడు గొలుచుచున్నా

ఆహిరి (ధన్యాసి) - చాపు

పల్లవి:

రామా యని మిమ్ము దలచని యానోరు - రాతి రోలనవలెను
ముమ్మాటికి రాతి రోలనవలెను

చరణము(లు):

బ్రతికినన్నాళ్ళు నీ భజనఁ జేయుట రామా! భవబంధమోచనము
అతిదయాపరుడని యార్తరక్షకుడని - యానందపడవలెను శ్రీరామా!

కన్ను లున్నందుకు ఘనమైన మీమూర్తిఁ గనుగొంటి భాగ్యమున
పన్నుగ భయములేకున్న రక్షకుడని యున్నదే సార్థకము శ్రీరామా

వాసిగ భద్రాచలేశుడవని నిన్ను నాస నెఱింగితి ని
న్నాసించి నరసింహదాసుడనని నే దోసిలొగ్గివేడితి శ్రీరామా

ఆహిరి - చాపు

పల్లవి:

రామ భద్రాద్రిధామా శరణన్న నేటిది మేరా
అంతట నీవేగతియని నేనాశించితినయా

చరణము(లు):

రంగుగ నీ నవరత్న కిరీటము రమ్యత జూపుమంటి
ముదముతోడి నీ ముంగురులిటు చూపి ముచ్చటాడుమంటి

కరుణతోడ నీ కస్తూరితిలకము కన్నుల జూపుమంటి
సురుచిరమగు నీసోగకన్నుల నన్ను జూచి బ్రోవుమంటి

పొందగు మకరము బోలు కపోలము సుందరతను గంటి
అందమయిన నీ మందహాస మిపు డింపు జూపుమంటి

సంతతంబునను సదయహృదయమున జాల నుంచుమంటి
కంతుజనక నీకాంచనచేలము గానుపించుమంటి

కర మరుదుగ నీకోదండము జూపి కళవు దీర్పుమంటి
కంకణములు గల కరయుగములు మదిని గోరుచునుంటి

అందెలు గజ్జెలు గల మృదుపదములు నమర జూపుమంటి
మేఘశ్యామల సుందరమగు నీమేను మేల్మి జూపుమంటి

పతితుల నేలెడి బిరుదు గలదని ప్రఖ్యాతిగ వింటి
నరుడను జడుడను జ్ఞానహీనుడను నన్నేలు మటంటి

అత్యాశకుడని అరమరసేయక యరసి ప్రోవుమంటి
జంట బాయకను వెంట నుండి నాయింట నుండుమంటి

నీదాసులవలె నే సేవజేయుటకు నేర్పు నేరనంటి
ధరణి భద్రగిరి వరదరామదాసుని దయ నేలుమంటి

గానం: శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, కాకినాడ.

కమాసు - ఆది / కాంభోజి - ఆట

పల్లవి:

రామనామమే జీవనము - భక్తావనము పతితపావనము

చరణము(లు):

హరిదాసుల జతగూడుదము వారి
ననుదినమును గొనియాడుదము
రఘువరుని సత్కథలెల్ల బాడుదము -
శ్రీధరుని గొల్వనివారి వీడుదము

రాముడె దొరయని పల్కుదము -
యితర రాజసేవకుల యలుకుదము
భక్తి ప్రేమ జనులమీద జిలుకుదము -
భువి పామరులను జూచి యళుకుదము

ఘట మస్థిరమని చాటుదము -
యమ భటుల దూరముననె మాటుదము
యీ చటుల సంసారాబ్ధి దాటుదము -
యెక్క చిటికెనె యఘముల మీటుదము

శేషశాయిగని మ్రొక్కుదము -
రఘు వీరు కథలు విని సొక్కుదము
దుర్విషయాదుల దెగనెక్కుదము -
మరి విబుధహితుల పొందుఁ దక్కుదము

సిరి సంపదలు విడజిమ్ముదము -
నరసింహావనుని నెద నమ్ముదము
భద్రగిరి నాథునకు దేహ మమ్ముదము -
అనితర యోగమున నుంట నమ్ముదము

కల్యాణి - ఆట

పల్లవి:

ఉయ్యాలో జంపాలోఁ మాయొప్పులకుప్పనికి
కరి కుయ్యాలించిన గోపాలునకు

చరణము(లు):

ఒడ్డారించిన దొడ్డ దనుజాల జడ్డ లుడిపి మా
కడ్డ బొడ్డున నొక్క వడ్డె తల లున్నబిడ్డను గన్నబిడ్డనికి

ఆలమున దనుజాల దునిమి దైవాలవిన్నప మాలకించి
నైలింప కోల లమరిన బాలుని గన్న బాలునికి వుయ్యాలో

ఆపన్నులకెల్ల ప్రాపై శోభనాద్రిపై నరసింహరూపమయి
పాపములెల్ల బాపదగు నీదు పాపని గన్న పాపనికి

కల్యాణి - ఆది

పల్లవి:

రామరామ యంటే నీ సొమ్మేక యేమి తక్కునోనే
కామితార్థ ఫలదాయక రఘుకులసోముని తారకనాముని రాముని

చరణము(లు):

కూరగాయమాటలు వదరెదవు కూటికైన రావు
గోరుకొలది శ్రీనారాయణ యని సారెసారెకును చాటిపలుకుము

గాసిచెంది తిరిగినఫల మించుక గానవైతివికను
వాసిగ భద్రగిరీశుని మనమున దలచుచు నరసింహదాసుని గనుగొని

కల్యాణి - త్రిపుట (ఆది)

పల్లవి:

ఇందువదన కంటివే యీసభతీరు - యెందైన మును వింటిమే
(దు) ఇందుశేఖరు డాదిగాగ పు - రందరాదులు గొల్వ ఖగరా
ట్స్యందనుం డిదె నారసింహాని మందిరంబున గొల్వుతీరెను

చరణము(లు):

వరుణపురముకన్న వాసవుసభకన్న వైభవమున నెక్కువై
(దు) సరసిజాక్షుని చర్య లెల్లను మెఱుపు జాంబునదపు గోడల
తరుచుగా లిఖియించిరి గురుతుగా మృదుపదములందున

శ్రీకరముగ రత్నసింహాసనమున చెలియ జానకితోడుత
(దు) ప్రాకటంబుగ దీనజనులకు బ్రాపు దాపై దివ్యవిగ్రహ
రూపు గన్పడఁ జేయుచుండెడి పాకశాసనవందితుని సభ

గానమునకుఁ జొక్కి గంధర్వనాథులే ఘనత హెచ్చరికసేయ
(దు) దీనజన పెన్నిధానమనగను దేవరాయని హృదయమందున
మానుగ వెంచేసియుండెడు మానమేతుని కొలుఁకూటము

కల్యాణి - త్రిపుట (ఆట)

పల్లవి:

సదయుడవని నిన్ను బదపడి వేడ నీ హృదయము కరుగదేమి
ముదముతోడ గరీంద్రు నాపద నెరను గని ప్రోచుటకు మది యిం
పొదవ వేగమె కదలి మకరిని మద మణంచి కరీంద్రు బ్రోచిన

చరణము(లు):

శరణాగతత్రాణ బిరుదాంకుడవని శరణు శరణ టంచును
మొరలిడిన యాద్రౌపదికి మును గరుణతో నక్షయపటంబులు
స్థిరముగను దయచేసి కురుభూవరుని బారి దొలంగ జేసిన

కడువేడ్కతోడ మున్ బడుగు బ్రాహ్మణు డొక్కపిడికె డటుకు లివ్వగ
దడయకను భక్షించి సంపద లిడిన నీదగు చర్య లిక నే
నుడువనేర ననంతశయనాఢ్యుడ వనగ వెలసిన మహోదయ

కరిహారినరుల నీ వరసి ప్రోచిన వార్త గుఱిగా నే విన్నంతనే
వెఱపు బాపెడు బిరుదుగల నాదొరవు నీవని మదిని నెంతో
స్థిరముగా నెఱనమ్మితిని నరసింహదాసావన పరాత్పర

కల్యాణ - త్రిపుట

పల్లవి:

పాహి శ్రీరఘునాయకా భక్తజనపాల నను బాయకా పాహి శ్రీరఘువీర
పరమదయాకర పాహి జనోద్ధార దైత్యవిదూర మాం

చరణము(లు):

వారివాహశరీరా వనరుహమిత్ర వంశపావనాకార
పారావారగంభీర క్షీరాంభోధివిహారాపాలిత పాండవ పరమోదార
సూరిజనమందారా రణజయశూర మౌక్తికహార వరసుకు
మార శ్రీరఘువీరమంథరధీర మౌనిమనోవిహారా

వరదాశ్రిత పాలనా - శ్రీలక్ష్మి నరసింహదాసావన
అరిదరశార్ఙ్గ నందక గదాయుధధర వరగరుడ కేతన లసత్కనకాంబరధర -
పురహార ప్రముఖాభివందిత పుండరీక నయన శ్రీధర -
నిరతిశయ గోవింద మాధవ నిఖిలలోకానంద భవహార పాహి శ్రీరఘు

గానం: శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, కాకినాడ.

కాంభోజి - ఆట

పల్లవి:

చల్లరె రామునిపై పూలు చల్లరే
చల్లరె విరజాజులు లాజలు మల్లెలు
మొల్లలు మంచి సంపెంగలు

చరణము(లు):

సీతాసమేతుని ఖ్యాతి వినుతిచేసి
బ్రీతితోడ బారిజాత కుసుమములు

సలలితముగ భక్తి చాల దీపింపగ
మొలక వెన్నెలుగల తులసిదళములు పైన

నీరుగన్నేరు పన్నీరు తీరు వకుళ
సారస దవన బంగారు పుష్పములు

వాసిగ నరసింహదాసుని హృదయ ని
వాసుఁడౌ శ్రీ శ్రీనివాసునిపైఁ బూలు

కాంభోజి - ఆట

పల్లవి

చూడరె మీరు సుదతులార - చూడరె మీరు

భావము నిల్పి చూడరె మీరు - వేడుకలర రామవిభుని యొయ్యారము

చరణము(లు)

స్వారివెడలి స్వామి వేంచేసెను - కోరి కుంకుమరస పోరతు లందిచ్చి

కమలముపై మంచుకణములవలె మించి - శ్రమబిందు కణములు చాల మోమున గ్రమ్మె

తాళవృంతములను తరుణులందరు గూడి - వేళచల్లగాను వీచుచు కన్నెత్తి

జారు కురులు కస్తూరి తిలకమును - తీరైన చూపులు దేరి కన్నులనిండ

మీరి భద్రాద్రి విహారుడు నేడిదె - నారసింహుని బ్రోవ నాథుడై వేంచేసె

కాంభోజి - ఆది

పల్లవి:

ఆరుదైన రత్న సింహాసన మందుఁ గొలువాయె శ్రీరఘురాముఁడు
మెఱుపుతోఁ దగు నీలమేఘ మన సీతా సమేతుఁడై ఠీవి మీఱె నేఁడు

చరణము(లు):

సరిలేని మౌక్తిక ఛత్రంబు భరతుఁడాసక్తి తోడుతఁ బట్టగ
వెఱవొప్ప లక్ష్మణుండు విల్లునమ్ములు దాల్చి వెనుకదిక్కున నిల్వగా
సరస శత్రుఘ్నుండు కరము లొయ్యనఁ జాచి చామరంబులు వీవఁగా
పరమభక్తుఁడైన పవమాన సుతుఁడు శ్రీపాదాంబుజము లొత్తఁగ నేఁడు

సారెసారెకు విభీషణుఁడు నాస్వామి హెచ్చరిక యనుచును దెల్పగా
కోరి సుగ్రీవాది వీరవానర వరులు గొలువు సేయుచునుండగా
జేరి మోదమున వశిష్ఠ గాధేయు లాశీర్వాదములు సేయఁగా
భూరిభేకశంఖ మొఱయు కాహళధ్వనులు భోరుకొల్పుచు మ్రోవగా నేఁడు

జిగి గుల్కు కమనీయ శీల దివ్యాంగనలు శృంగారములు సేయగా
పొగడొందు మాణిక్యవేదిక ప్రభలు దిక్పుంజము రంజిల్లగా
సొగసైన నుదుటఁ గస్తూరికా తిలకంబు నిగనిగను ప్రభ లీనగా
నగణితంబుగ నయోధ్యా నాయకుఁడు కోటి హరితేజమునఁ బొంగగా నేఁడు

కాంభోజి - ఆది

పల్లవి

ఎంతో రమ్యమై యున్నది - రాములభవన
మెంతో రమ్యమై యున్నది
కంతుకోటిజితకాంతి గలిగి భువి
సంతతమును రామచంద్రులుండు గృహ

చరణము(లు)

పావన మైనట్టి భక్త కదంబము
సేవసేయఁగ మన సీతావరునిగృహ

ఇంపుగ వీణ వాయించుచుఁ గీర్తన
లింపుగ జేసి కీర్తింప రాముని భవన

క్రొత్తగ వ్రాసిన చిత్తరు ప్రతిమలు
మొత్తమై మెఱయ రఘూత్తముని సదన

వాసి గలుగు భక్తవరులు గూడి నుతిఁ
జేసి వేడువేళ శ్రీరాముల సదన

కోరి వేడు తూము నారసింహునిఁ బ్రోచు
ధీరుని భద్రాద్రి విహారుని సదనము

కాంభోజి - ఆది

పల్లవి:

రాముని నమ్మితి నా దేహము స్వామి కమ్మితి
కామకోటి సుందరాకారుడైన శ్రీభద్రాచల

చరణము(లు):

క్షయము లేనిది పారుష్యము లేనిది
భయము లేనిది యొకరికి బాధగానిది
గావున పయనమై పావనమౌ న
క్షయపాత్ర నాధారము చేసుక

ముజ్జగంబుల కెల్లను మోదమైనది
సజ్జనజీవనము సంసారతారకము
లజ్జవీడము భక్తలక్షణయోగము కాళ్ళను
గజ్జకట్టి తంబూర ఘనముగ బట్టి స్మరణజేయుచు

భాసురమైనది భద్రాద్రీశునికొలువిది
మోసము లేనిది భక్తమోక్షప్రద మిది
వాసవాదుల కెల్లను వంద్యమైనది
వాసిగాను నరసింహదాసు డనుపేర బరగి

గానం: శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, కాకినాడ.

కాంభోజి - చాపు

పల్లవి:

కట్టి వేయగదరే శ్రీరాముల గట్టిగ మదిలోనను
కట్టి వేయరె మీరు దిట్టముగా యోగ
పట్టాభిషిక్తుని పట్టు వదలకుండ

చరణము(లు):

గుఱి యను స్తంభము భక్తియనెడు మురిపెంపు పురిత్రాటను
స్థిరమైన హృత్పద్మవర సదనములోన
నొరులు రాకుండ గరిమ శ్రీరాముని

చూడ రూపము లేదటే వానితో మాటలాడ శక్యముగాదటే
చేడియ యికనైన జాడవెదకి వాని
తోడి తెచ్చి మీవాడ వదలకుండ

ఊరుపేరు లేదుగా మనలో ఆత్మాకారుడై విలసిల్లుగా
సారసాక్షి మున్ను ధీరుఁడై గోపిక
లారడిఁ జేసిన చోరుండు వీడటె

వారిజాక్షి చూడవే యీ చిన్మయాకారుని గన నేరవే
వేఱులేక తూము నారసింహునియింట
భారకుడై యున్న సారసనాభుని

కాఫి - ఆట

పల్లవి

కపురంపు విడెము లివిగోను, రామ, కరుణ జేకొనుము మ్రొక్కేను
నిపుణయై సీతానెలత అందిచ్చేటి

చరణము(లు)

పచ్చిపోక లిచ్చవచ్చు లవంగాలు
మెచ్చయిన యాలకులు మిళితమై యొప్పెడు

కాచు నారికేళ ఖండములును యెంతో
రాచయోగ్యమైన దాచిన యుతముగ

పండు జాజిఫలములు పలుచని జాపత్రి
దండిగ నరసింహదాసు డర్పించేది

కాఫి - అట

పల్లవి:

విరిబంతులాటలు చూడరే మనవెలది సీతాపతిని వేడరే
సరసంపు మోమున చిరునగ వొప్పగ కరకంకణంబులు ఘల్లని మ్రోయహ

చరణము(లు):

కలికిచూపుల నీటు గుల్కగ నెంతో కనుసైగలను నీటు చిల్కగ
అలికుంతలములు మోమందు గునిసియాడ చిలుకలకొలికి యా సీతారాము లాడెడి

ఉరమందు ముత్యాలసరములు యెంతో చిలుకల పలుకులు మెఱయగవింత
బంతులు కేలబూని శ్రీకరమైన నవ్వుల కాంతారాము లాడెడు

శృంగారరసములు గుల్కగ నెంతో అంగన లిరుదెస బాడగ
రవముద్దుటుంగరములు వ్రేళ్ళ మెఱయ సీతారాము లాడెడి

కందర్పజనకుఁడు సీత యాడు కందుక క్రీడానిపుణత
పొందుగ భద్రాద్రియందునగాక మరెందు గలదు ఓ యిందువదనలారా

తాటంకముల్ సొరసియాడగ మంచి తళుకు కస్తురిబొట్టు మీరగ
కాటుక కన్నులకాంతి మెఱయగ సీతా కాంతుని మోము తా గనుగొని యాడెడి

మీరి భద్రాద్రి విహారుడు తూము నారసింహుని బ్రోచుధీరుడు
కోరి త్రిజగములు వారక నొకటిగ జేరిచి పువ్వుల చెండ్లాడెడి

కాఫీ - ఆట (భైరవి - ఆది)

పల్లవి

దొరవలె గూరుచున్నాఁడు భద్రగిరి నాథుఁ డితఁ డేమొ చూడు
మెఱుపైన చామంతి విరులదండలు చాలముఱియుచు
ధరియించి ముదిత సీతను గూడి

చరణము(లు)

పురుమంజి ముత్యాల సరులు కెంపుల తాళి
మెఱయుచు నుండగఁ జిరునవ్వు మొగముతో

కాంచనచేలముఁ గనక కిరీటము
లాంఛనములు గల లక్ష్మణాగ్రజుఁడిదె

విరుల చప్పరమునఁ బరమ భక్తులు గొల్వ
నరసింహదాసుని నరసి ప్రోచుఁటకు

గానం: శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, కాకినాడ.

కీరవాణి - ఆది / మధ్యమావతి - ఆట

పల్లవి:

రామనామామృతమే నీకు - రక్షకం బనుకోవె మనసా
కామక్రోధ లోభాదులను - ఖండించు నీనామమహిమ

చరణము(లు):

తల్లి తండ్రి యెవరు నీవు - తర్లిపోవువేళ రారు
యెల్ల బాంధవులు చుట్టాలు - యేమిగతి కల్పింపలేరు

ధనమదెంత కలిగియున్న - తనతోడుత తగిలిరాదు
తనయు లెంద రున్నఁగాని - తనవిధిఁ దప్పింపలేరు

నేరిచి నేరక సేయు - నిత్యకృత్యవిధులు నేడు
సారసాక్షున కర్పించి - నారసింహదాసునిఁగూడి

కేదార - ఆది

పల్లవి:

సీతారామయ్య వైకుంఠమునకు బోవుచున్నాము రామ
భూతలమున దాసులకు ప్రీతితో దండము బెట్టి

చరణము(లు):

కాళ్ళకు గజ్జలు గట్టి ఘనముగ తంబుర బట్టి
మేలిమితో భద్రాద్రిరాముల మఱవక చూచుచు మేము

మోదముతో గోదావరి నాధారము జేసికొని
సాధుజనుల వెంబడి మేము సరగున శ్రీరాములగూడ

వాసిగాను వరదరామదాసుని వెంబడి మేము
రోసి వాంఛలు కోసివేసి రాముల జాడ

కూరిమితోడుత తూము నరసింహదాసులము
ధారుణి సురులకు మేము దండము దండము లిడుచు

కేదారము - రూపక

పల్లవి:

నారాయణ నారాయణ నారాయణ హరే
నారాయణ ఘనముని నారాయణ శౌరి

చరణము(లు):

కరుణాకర శరణాగత భరణా మృదుచరణా
అరుణారుణ బింబాధర చరణా భవహరణా

కస్తూరి మదరేఖారచన ముఖశోభా
మస్తకమకుటాంగద మోహో శుభరేఖా

వరభద్రాచలవాసా వరమృదుగుణభూషా
వరదరామదాసాన్వయ భూషాఖిలవేషా

కేదారగౌళ - చాపు

పల్లవి:

పూజ చేతాము రారె శ్రీరాముల
పూజ చేతాము రారె పుండరీకాక్షుని పదపద్మములకు పన్నీరు పువ్వుల

చరణము(లు):

నవరత్న పళ్లెముల నవనవలాడెడు
నవతులసీ దళములు నయముతోడుత తెచ్చి

గొజ్జంగి రేకులు ఘనమైన కమలములు
కాంతి చేమంతులు కడువేడ్కతో దెచ్చి

మొల్ల సుగంధములు కొల్ల దెచ్చిన
మల్లెపువ్వులు మంచి మందారపుష్పముల

వరభద్రగిరియందు వరదరామదాసుని
హృదయ కమలమున నునికి జేసియున్నాడు

కేదారగౌళ - రూపక

పల్లవి:

శ్రీమానస నవకైరవసోమా రిపుభీమా
రామా శ్రీ భద్రాచలధామా

చరణము(లు):

నారాయణ మధుసూదన నీరేజనాభ
సారసభవ నారదనుత శ్రీపద్మనాభా

ధరణీవర కరుణాకర వరమునిజనపోష
సురవందితచరణా భవతరణా

కనకాంబర వరమణిమయకాంచన సద్భూషా
దినకరవంశాంబుధి యోషధీశా

కుండలమణి మండిత గండస్థలశోభా
చండదనుజఖండన వేదండా

ధీర మహోదార యిలోద్ధార యశస్సార
భూరిదయాపూరా రఘువీరా

రామ ఘనశ్యామ బుధస్తోమ జనకామా
సామజవరదా సురనుతనామా

భూమిసుతా సహితా సన్నామా కవిరామా
శ్రీమదయోధ్యా మంజులరామా

అంభోరుహ కుంభోద్భవ సంభావితచరణా
జంభాంతక మణిసదృశశ్యామా

భీషణ ఖరదూషణ మదశోషణ నిజవేషా
పూషాన్వయ భూషణమణిభూషా

కుటిలాలక శోభిత ఘట నిటలాకుటిలతటలా
చటులాసుర పటలాంతక జయ జయ

మునిమానస వనరుహ శోభన దినకరరూపా
వనజాయతలోచన రఘువల్లభ

శ్రీయుత నుతవాయుసు తామేయబలోపాయ
సాయక రఘునాయక ఫలదాయక

మనువంశాంబుధిసోమ వరమునిజనపరిపాలా
దనుజాంతక నరసింహోవనచరణ

ఘూర్జరి (శంకరాభరణము) - ఆది

పల్లవి:

శ్రీరామ జయరామా - శ్రీసీతామనోరామా! కారుణ్యగుణధామా కౌసల్యరామా
నీల నీరదశ్యామా నిత్యశోభనదామా! ఫాలలోచన కామా భద్రాద్రిధామ

చరణము(లు):

సంపెంగతైలమును చారు శిరోజముల నలది
యింపుగ చందననలుగు లింతు లిడియెదరు

పన్నీటిజలమును బాగుగా మజ్జనమాడి
సన్నపు వల్వలు దాల్చు సమయ మిదియె

నవతులసీ మాలికలు నవ్యశృంగారముగ దాల్చి
కవగొని చక్కొరశౌంరి గైకొను వీవేళ

మాయామానుషవేష మునిజనావనతోషా
మాయాదానవశోష మంజులభాషా

కుటిలకుంతలజాల కోటిమన్మథలీల
చటుల కస్తూరిఫాల సామగానలోల

సరయూతీరవిహారా సాధుజనావనధీరా
గురుతరమౌక్తికహార కోమలాకారా

సురుచిరకాంచనచేల నరసింహావనశీలా
వరదా శౌర్యవిశాల భక్తానుకూల

## చూర్ణిక

కోసలాధీశ పంక్తిరథకృత పూర్వసుకృతఫల పరిపాకభాగ్య విస్పుమర పుణ్యోదయ సదవతారః ।
నిఖిలజన నయనానంద కందళిత సుందర కౌమారః। విజయశ్రీ వదానత బుధ మనోరథ సాఫల్యబాల్యః।
అంఘ్రిపంకజ పరాగలేశ యోగజిత గౌతమ సంయమిప్రవర దుర్భరశాప సంతాప హరాహల్యః।
దివ్యప్రబంధానుసంతత పంచమహావాద్య నిర్ఘోషైః। పాయస గుడాద్య ముద్గాదన తింత్రిణీ ఫలరస
సర్వతిలతైల శాల్యన్న హృద్యానవద్య భోజ్యలేహ్య చోష్య పానీయ భుక్తా విశిష్ట పదార్థ పవిత్రీకృత
సమస్తచేతన విదుర్మద దనుజ నిబిడ తమః ప్రద్యోతనః। భద్రగిరి వరశిఖర సౌధాంతర విహారః।
శ్రీ రఘువీరః। లక్ష్మినృసింహ రామదాసాభీష్టదః। కుందకోరకరదః। అస్మాన్ రక్షతు॥

## చూర్ణిక

నిస్తుల వజ్రోపలస్థగిత శాత కుంభ కుడ్య వేదికా కవాటార్గళ వాతాయనే!
మరకతమణినిబిడ తోరణమాలికాలంకృత ద్వారభుజంగే! నిరంతర
మంగలాచార కలిక సాధ్వీజన సంసిక్త గంధసార కస్తూరికా కాశ్మీరజన్మ
కర్దమ వినివారిత నిజసందర్శనాగత నానాదేశ పరివృత భూషణ సంఘట్టన
రజః పుంజ పింజరీ తరంగ వల్లీమతల్లీ విలాస భాసురే! నిబిడాంధకార పరివృత
చరణామూల్యరత్న దీపికాడంబర విడంబమాన దర్పణాబింబిత చతుర్దిగ్రాజ
సదనాంతరాళే! సుప్రతీకౌదార్య కథాలేఖన విచిత్రతర బహువిధ పటుతర
పటవితాన మనోహరే! శ్రీసౌజ్ఞ శిఖరహారివాలుకాబీజ చంద్రరజ స్సుమనామేయ
ఫలక్రముక తాంబూలవల్లీ చందన సంయుక్త ముద్గకామోదజల సంపూర్ణరకనకాలుకే
ధర్మ నిర్మితడోలికా కలిత మరాళ శాల్మలీ తూలానల్పతల్ప శిరశ్చరణ
పార్శ్వదేశోపధాన మానితసూన మల్లికాతల్పిత మృదుపర్యంకే!
వైదేహ్యాసహాశయానం పతంగపుంగవయానం నవీన నాగవల్లీ పూగఖండ
ముక్తాచూర్ణ తాంబూలఖాదితం! దళిత దితిసుతం పయోమండల శితశర్కరతోయ
క్షీరాభ్యవహారం! శ్రుత్యంతవిహారం! సీతాసీమంతినీ కృత నికృత నీరాజనాద్యుపచారం!
లక్ష్మీనరసింహ రామదాస హృన్మందిర విహారం! సకల జగద్భరణ జాగరూక
నిద్రా ముద్రాభిరామం! శ్రీరామ మహం వందే!!

## చూర్ణిక

శ్రీమజ్జయవిజయ వైనతేయాంజనేయ నిలయీకృత మహాముఖమంటపాభ్యంతర సమాసీన సమయారవిందభవ కందర్పరిపు సంక్రందన బృందారక సందోహానల వివస్వత్సు కర్బుర వరుణ మరుద్రాజరాజ రాజమౌళి సమ్యగ్వంద్యమానపదరాజీవా। రాజీవ శరశతకోటి జగన్మోహనావతారా। ఇన తారాధిప నిభాస్యోపరి కురువిందముక్తావళి సంవళిత లసద్దుర్ణషిషు భీషణేషు చయవిలుంఠిత బాహాబల సుబాహా తపనీయ వాతాయు దైతేయ త్రిశిరః ఖరదూషణ మహాకాయాతికాయ దేవాంతక నరాంతక విద్యుజ్జిహ్వాగ్నిపర్ణ విరూపాక్ష ధూమ్రాక్ష మకరాక్ష శక్రజిత్కుంభకర్ణ దశకంఠ ప్రభృతి నిశాచరకంఠా। కంఠసౌందర్య తృణీకృత శంఖా। శంఖకాహళ మురళీవిపంచికా పంచమ స్వరాంచితానూన గానానవద్య పంచమహావాద్య రసప్రమోద హృదయ జలజాతా। జాతరూపమయ ప్రభాభాసమాననేత్రా। నేత్రద్వయ కరుణావలోకనామృతధారావర్ష ప్రహర్షిలోకా। లోకాలోకపర్యంత భూషిత కుందమందార హారిచందన హారసైంధవ శరదిందు సితారవింద శేషాశీవిషభూష కాశ ప్రతీకాశ కీర్తిభాసా। ???మాభ్యానమాన తారకమంత్రపఠన విబుధనమస్కార మానస। మానసరాజిత రాజమరాళా। మరాళాధ్వ సంభూతి దేశనాభీ మహోత్పలా। ఉత్పలదళ వ్యాకోచాతసీ గుచ్ఛ బలభిదుపల సజలజలదశ్యామ వివర్ణనీయ చిత్రవర్ణశిఖా మానసికాచ్ఛతాళి దళ ఘుటికాఘటిత స్ఫుటవ్యజనామల ధవళాతపత్ర సుందరతర రజత దండప్రజామర పుండరీక బంధుమండల సంపూర్ణిమా శశాంక సుదర్శన పాంచజన్యాద్యనేక సార్వభౌమ శుభలాంఛన విరాజమానా। మాననీయ జనతాశయ ధృతకరదీపికా ప్రతిఫలిత వివిధమాణిక్య కనత్కుండల రుక్తాండవ కృద్గండద్వయ దర్పణా మండనాయిత తారకా ఘనసారాన్ఖుర్య నవరతన నీరాజనాభిరామా। భద్రాచల రఘురామా। లక్ష్మీనృసింహ రామదాస హృత్కమల కర్ణికాధామా। ధామాపహతాయుత తిగ్మధామా నమస్తే నమస్తే నమః॥

## చూర్ణిక

శ్రీమద్భూమిసుతామనః కుశేశయ దివాకరం
దశవదనముఖ కమల నిశాకరం - సౌజన్యగుణమణిరత్నాకరం - భక్తజనవశీకరం
త్రిభువన సుధాకరం సనక సనందన సంసేవిత శరణారవిందం - సచ్చిదానందం

గోవిందం విబుధజనపరివృత మునిజనానందం - శ్రీముకుందం - అరుణారుణ
కోటితుల్యప్రభామకుట కంఠాభరణ నీలజీమూత సమాన వైభవ సుందరాంగం
కరుణాపాంగం - దాసదాస నిజదాస హృత్కమల వికాసం - మునిజన మనోల్లాసం

భాసురమందహాసం - శ్రీభద్రాచల నివాసం - స్మరకోటివిలాసం - త్రిపురహర
విరించి నారదాది మునీంద్రస్తుత దివ్యసుందర వేషం - మృదుమధురభాషం
శ్రీరఘుకులభూషం - నారసింహదాసపోషం - భజేహం

## చూర్ణిక

శ్రీమత్సమస్త భూపాలజాల సుందరీసందోహసుందర నిటలసమగ్ర కుంకుమస్ఫుట
విలక్షణలక్షణ చరణారవింద మైథిలీ శాతకుంభ కుంభత్కుచ కుంభ సంభరిత
మృగమదసార ఘనసార కాశ్మీరచందన పటీర కర్దమాంకిత వక్షఃప్రదేశం - సుప్రకాశం ॥

వేదండతుండాయమాన వేదండతుండాయమాన దోర్దండఖండ మండితశౌర్య మహోద్దండ సంధానకాండ
పాండిత్యదండన కృతఖండన రిపుమండలం - గండస్థల ప్రతిబింబిత వక్రీకృతకుండలం ॥

చిత్రరత్నచామీకరయుత మకుట కటకాంగుళీయక మంజీర హారకేయూరముఖ మణిభూషణ
ధగద్ధగాయమాన కోటికోట్యర్క తృణీకృతచరణ విరాజితం - భవనిర్జితం ॥

సమస్తమునిజన హృత్కమల కర్ణికాంతరవసంతం - చంద్రానన విరాజితం - ఖరాసుర విరాధ
దశకంధరముఖ్య నిశీధినీచర నఖర రణరంగ విదారన కారణ అనివార్య శౌర్యధైర్యం -
సాగరసమాన గాంభీర్యం ॥

సకల జగజ్జన సంస్తూయమాన తారకనామ మహామంత్రరాజ స్వరూపం - వరగుణ కలాపం ॥

ధర హిమధర శతతార తారకానికర నీహార హీరడిండీర ఘనసార మరాళపటీర
విద్యుజ్ఝరీ హారిహార్యైరావణ శరకుసుమ విసర శరత్సమయ ధరాధర హాలధర, శారద,
నారద, పుండరీక, కుండలీశ, పాండురరుచి నిరసన యశోవిశాల దశదిశాభాగం -
మహోన్నతభోగం ॥

శుక, సనక, సనందన, సనత్కుమార, సనత్సుజాత, నారద, కశ్యప, విశ్వామిత్ర,
పరాశర, వ్యాస, శౌనక, వశిష్ఠ, వల్మీకభవ ప్రముఖ ఋషిస్తుత చరిత్రం -
మహేంద్రనీలోత్పలనిభగాత్రం ॥

వివిధ రుచిర ఘనమందిర కుడ్యోపరిభాగ విరచిత నానావర్ణ మంజులతర సాలభంజికా
పుంజరంజిత విచిత్రనూతన రంభాస్తంభాయమాన చతుర్ద్వార మరకతమణి బంధతోరణ మాలికాలంకృత
సభామంటప ప్రదేశ గారుడోపల పుష్యరాగ ఖచిత సింహాసనాసీనం - కౌస్తుభ భద్రాయమానం ॥

శ్రీమత్సీతా లక్ష్మణ భరతశత్రుఘ్న హనుమత్సుగ్రీవ విభీషణాంగద జాంబవత్ప్రముఖ పరివారసమేత
పట్టాభి రామచంద్రదేవం - దేవదేవం ॥

సమస్త రాజాధిరాజ కోటీరఘటిత మణిరాజరాజ నీరాజనకృత విరాజిత పదరాజీవం -
కరుణారస స్వభావం ॥

అనూనగాన వేణు వీణానినాద మృదందతాళ నృత్యవాద్య వైఖరీ వినోద తూము నృసింహదాసాభిధాన
విరచిత గద్యపద్యానవద్య విద్యానవరత హృద్యం - వేదాంతవేద్యం - మమ కులదైవతం - మమ జనకం -
మమ భక్తిముక్తిప్రదం - శ్రీభద్రాచల ధామం - నిరంతర మహం నమస్కరోమి ॥

గానం: శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, కాకినాడ.

తోడి (శహన) - ఆది

పల్లవి:

వందన మిదె శ్రీరంగ నీకు వందన మిదె

చరణము(లు):

వందనమిది గోవింద పరాత్పర
బృందారకముని బృందశరణ్యా

కుందరదన శరదిందు వదనమును
డిందు సేయనగు సుందరవదనా

అంగజ జనక విహంగ తురంగ భు
జంగశయన భవభంగ శుభాంగా

ధారాధరనిభ ధీరవిహారా
పారావార సమాన గంభీరా

తీరయుభయు కా - వేరి మధ్యను వి
హార త్రిజగదాధార మహాత్మా

మురవిదళన తూము నరసింహావన
పరమదయాకర - పాతక హరణా

దేశాక్షి - ఆట

పల్లవి:

రామరామ యనన్నైతిని
రామరామ యనన్నైతి రాజసము విడన్నైతి
ప్రేమతో శ్రీభద్రాద్రిధాముని గనన్నైతి

చరణము(లు):

కానిపోని పనులు నేఁ గడువేడ్క నొనరించి
కడకు కాలునిచేతిగాసి నోర్చి
పూని దుర్విషయాది పుంజములను జిక్కి
మానవాధముడనై మసలితిగాని

దినము నెనిమిది జాముల నొక్కగడియన్నైన
మనమున రామునిమహిమ వరించి
ఘనుల సంగతి గూడి కాలము గడపక
దినములు వ్యర్థముగా తిరిగితిగాని

దారితప్పి సంసారమునను జిక్కి
కారుమాట లాడి కాలము గడపి
భూరి దుర్యశముచేఁ బొక్కుచు సొక్కుచు
సారసాక్షునికథ చవి దెలియనైతి

తనివిదీరగ భవతాపత్రయము నొంది
మనసు చంచలమంది శునకమువలె ను
దినము పొట్టకొరకు ఘననీచములు లేక
ధనవంతులను వెంటఁ దగిలితిగాని

వాసిగ భద్రాద్రివాస శ్రీనరసింహ
దాసుడనని నీకు దోసిలొగ్గితిని
రోసి యిహము తెల్లఁ ద్రోసి మనసు కుదురు
చేసి గొల్వఁగ లేక చెడిపోతిగాని

దేశీయ - ఏక

పల్లవి:

పాహిమాం కృపానిధే - పరమపురుష శ్రీహరే

చరణము(లు):

మోహాలోభతాపశమన - మునిజనాభివందితా

దనుజమద విదారణా - దాస సుజనపాలనా

భక్తచందనా కృపాళో - భవ్య సరసిజాననా

వారణాదిపాలనా - వైరిమదవిదారణా

నారసింహదాస హృదయ - నలినదినకరప్రభ

ద్విజావంతీ (దర్బారు) - చాపు

పల్లవి:

దంతధావనముఁ దడయ కవధరింపుము దశరథ నృపనందనా, భక్తచందనా
దంతిరక్షక దాసపోషక దనుజాంతక శృంగారవంత శ్రీరామ

చరణము(లు):

పూషణుఁ డుదయించె పుణ్యపురుషులు సంతోషముతోడ నేడు
శేషశయన నీ విశేషము జూడగ
దోష రహితమని భాషింపు చున్నారు

అజభవామరులును నఖిలసన్మునివరులు నఖిలదిక్పాలు రెల్ల
భజనజేసి కృపబడయు కోరికతోడ
గజిబిజిగా నిన్ను గాచియున్నారదే

వాసిగ భద్రాద్రివాసా శ్రీనరసింహదాసపోషక రాఘవా
ఆసించియున్నాఁడ అనఘ నీ దర్శన
లేశముచే జన్మవాసన లడగునని

ధన్యాసి - ఆది

పల్లవి:

భామామణులారా వీరు పయనమై రారె
ప్రేమమీరగ భద్రశైల రాములఁ జూతాము

చరణము(లు):

చాలగ గౌతమినది స్నాన మబ్బును
మేలైన ప్రసాదములు మెక్కవచ్చును

సురలు మెచ్చిచూడగా కిన్నరులు మ్రోయగ
గుఱుతుగ రాముడు పెండ్లి కొడుకైనాడుగా

చైత్రశుద్ధనవమి చిత్రతరముగ
భూపుత్రిక వివాహమున సౌమిత్రి గొల్వగ

కన్నుల పండువుగాను గాంచవచ్చునే మంచి
పొన్నులపై నిండ జల్లి పొగడవచ్చునె

కూరిమితోడుత తూము నారసింహుండె
వారక భద్రాద్రి కేగువాడైనాడుగ

ధన్యాసి - రూపక (ఆట)

పల్లవి

దర్శన మదిగో భద్రాచల దర్శన మదిగో
దర్శన మదిగో శ్రీహరికి మందిరమై
సిరిగలిగి వెలసెడి, గిరిసత్తముని యొక

చరణము(లు)

తళతళత్తళలు దిక్తటములఁ బ్రసరింప
లలితమైన కాంతి గలిగిన గోపుర

పరమ పతితులను బావనులుగఁజేయు
హరిమందిరముపై మెరయుచుండెడి చక్ర

ధరణిలోపల తూము నరసింహదాసుని
దొర యేలు శ్రీభద్రగిరి యుత్తముని యొక్క

(లాలిపాట) నవరోజు - ఆట

పల్లవి:

లాలి శ్రీభద్రాచలేశ జయలాలి
లాలి శ్రీనిజభక్తవాస జయలాలి

చరణము(లు):

రంగైన నవరత్న మంటపంబునను
బంగారుతొట్లలో బాగుమీరగను
శృంగారముగ సీత సేవింపుచుండ
పొంగుచును నిదురబో అంగనలు పాడ

పటుతరంబుగ మెఱయ భాసురకిరీట
వాటముగ కస్తూరి తిలకంబు నుదుట
చాటుమాటును లేక సరసముగ నిచట
నీటుగా నిదురబో నా కన్న లెదుట

సొగసైన మొలక నవ్వుల ముద్దుగులుక
సొగకన్నుల కలికి చూపులను గులుక
బాగుగను నీచిన్ని పలుకు సుధ లొలుక
వేగమున నిదురబో రఘుకులతిలక

నిద్దంపు చెక్కిళ్ళనీటు మెఱయగను
సద్దుసేయక కొల్వువద్ద లే నిపుడు
ప్రొద్దుపోలగ బోయె ముద్దులరామ
నిదురబోవే యికను నీరదశ్యామ

భద్రగిరి వరదరామదాసునకు
వరము లొసగుటకన్నై వెంచేసి నేడు
వసియుంచి వానింట వర సీతతోడ
వనజబాంధవవంశ నిదురబో యికను

## నవరోజు

చరణము(లు):

జోజో రఘూత్తంస జో పద్మనాభా
జో వైథిలీనాథ జో రామచంద్రా

జో లక్ష్మణాగ్రజ జో కామజనక
జో భక్తవత్సల జో శేషతల్ప

మేలిబంగరు రత్నడోలిక ఘటించి
జాళువాముత్యాల జాలరు ఘటించి
నీలవర్ణరుడ వనుచు ని న్నందు నుంచి
లాలి యని యూతు రిదె లలనలును మించి

జలకములు పోసి యలకను దీర్చి నుదుట
దిలక మమరగ బెట్టి తెలిగలువతేట
జిలుకుమను ముకురముల గలప్రభలు మీటఁ
జెలులు పాటలఁ బాడఁ జేరి రిప్పోట

ముంగురులు దువ్వి రంగుగ జాంచు కట్టి
రంగు బంగరు రావిరే కమరఁ గట్టి
శృంగారముగ ముద్దు టుంగరము బెట్టి
అంగనలు నిదుర బుచ్చెదరు జోకొట్టి

కూరిమిగ భద్రాద్రి శ్రీపురవిహారా
తీరుగా గౌతమీతీరమున మీర
ధారుణీసుత గూడి కోరికలు దీర
చేరి నిదురించుమీ శ్రీరామధీరా

ప్రేమమీరగ తూము నరసింహునితో
వేమారు నాటపాటల మరగి తెంతో
నేమమున వాఁడు నిన్నే మఱిగి నెంతో
కోమలాకార నిదురించు జానకితో

గానం: శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, కాకినాడ.

నాట - ఆది (జంఝూటి)

పల్లవి

సీతామనోహర పాహి మాం రామ -
సీతామనోహర పాహి మాం

చరణము(లు)

సీతామనోహర
వాతాత్మజాధిప
సీతాబ్జలోచన సింధు గంభీరా

కుండలిశయన వే -
దండగమన కో -
దండధరణ మార్తాండ ప్రవీణ

రుద్రాది ముఖ్యదేవ -
భద్రాద్రివినుత శ్రీ-
భద్రాచలవిహార - భక్తమందార శౌరి

వైకుంఠ వాసుదేవ -
వామన శ్రీధర - వనరుహనాభ
మునివందిత పాదయుగళ

భాసిత నారసింహ -
దాసమనోజ్ఞ వి -
కాసాదరహసిత - హాసా చిద్విలాసా

గానం: శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, కాకినాడ.

నాట - ఆది

పల్లవి:

నమోఽస్తు తే రఘునాయక! నమోస్తు

చరణము(లు):

నమోఽస్తు తే రఘునాథ పరాత్పర
రమా మనోహర రణ జయశూర

పారావార విహార గంభీర
పాథోధిశయన పంకజ లోచన

మందర గిరిధర మహిత విచార
మానిత కాసార - మణిమయహార

వారణ దుఃఖనివారణ శుభకర
నారసింహ దాసావనలోల

నాట - ఏక

పల్లవి:

వందనమిదె ఓ గణనాథా - నీకు

అనుపల్లవి:

వందనమిదె యరవిందంబులకన్న
నందంబగు - మీ సుందరాంఘ్రులకు

చరణము(లు):

ఇందుధరుని సతిముందర ధిమిధిమి
చిందులుద్రొక్కు మీ - చిన్నపదములకు

అనిశముఁ జతురాననుఁ డాదిగ స
ద్వినుతిసేయు పదవనజములకును

అక్కున ప్రగడ శ్రీహరిదాసుని మది
చక్కఁగ నిల్చు మీ చరణంబులకును

నాట - జంపె

పల్లవి:

జయ జానకీరమణ - జయ విభీషణ శరణ
జయ సరోరుహచరణ - జయ దీన తరణా

చరణము(లు):

జయ లోకశరణ్య - జయ భక్తకారుణ్య
జయ గణ్యలావణ్య - జయ జగద్గణ్యా

సకల లోకావాస - సాకేతపురవాస
అకలంక నిజావాస - అబ్జముఖహాసా

శుకముని వినుత పాత్ర - శుభదనుత చారిత్ర
మకరకుండలకర్ణ - మేఘసమవర్ణా

కమనీయ కోటీర - కౌస్తుభాలంకార
కమలాక్ష రఘువీర - కమలావిహారా

సమదరిపు జయధీర - సకలగుణ గంభీర
అమల హ్రీంసంచార - అఖిలార్తిహారా

రూపనిందితమార - రుచిర సద్గుణశూర
భూప దశరథకుమార - భూభారహారా

పాపసంఘ విదార - పంక్తిముఖ సంహార
శ్రీపతే సుకుమార - సీతావిహారా

నాటకురంజి - ఆట

పల్లవి:

నీలనీరదగాత్ర నీరజదళనేత్ర నెన్నడు గనుగొందునో
వాలాయముగ వనజాలములో జిక్కి మేలెరుంగక యని
మృగమునై తిరిగితి మేలిబంగరు చేలమును వజ్రాల మకుటాంగ
ములును ముత్యాల సరములు లోనుగా రత్నాల చౌకట్లమరుచుండెడు

చరణము(లు):

చుక్కలరేని నెకసక్కెములాడు చక్కని నెమ్మోముపై
చొక్కపు కస్తూరి చుక్కబొట్టుఁ దీర్చి
గ్రక్కున పదముల గజ్జెలందెలుమ్రోయ
(దు) మక్కువతో ప్రణమిల్లుచును పెం -
పెక్క నానందంబు మదిలోఁ
బిక్కటిలగ జన్మఫలములు
దక్క హృత్పద్మమున నిరతము

కాంచనరత్న సంఘటిత మంటపమున మించు పీఠమునందు
పంచశరునిచేతి బాణమొయని దీ -
పించు భూమిజఁ గూడి వేంచేసి దీనులఁ
(దు) గాంచి సన్మానించి వారల
వాంఛితము లీడేర్చుటకు మో
దించి భవభయమెల్ల మొదటికి
ద్రుంచి వెఱవకు మనుచుఁ బ్రోచెడు

మీరి భద్రాద్రి విహారుఁడై భక్తమందారుఁడై రఘువీరుఁడై
కోరి కలర తూము నారసింహునియింట
భారకుఁడై యున్న సారసనాభుని -
(దు) నీరజంబులఁ బోలుపదముల
శ్రీరజః పటలంబుఁ గన్నులఁ
జేరిచియు ధన్యోహ మనుచును
జింత లెల్లను బాసి మదిలో

నాటకురంజి - చాపు

పల్లవి:

ఏమిర దశరథరామా నన్నేటికి రక్షించ విది నీకు ప్రేమా

చరణము(లు):

పతితుడనని దెల్పుకొంటి
పతితపావన బిరుదు గలదంటి
అతి మోదమున నమ్మియుంటి నాకు
గతి నీవేయని నిన్ను బ్రతిమాలుకొంటి

కరుణ రాకున్న దిక్కెవ్వరు మోహా
పరవశుండను నన్ను బరులు చేకొనరు
గురి దెల్పువా రెవరు లేరు నీవు దరిగాక
ధరలో నెవ్వరు గానరారు

పరుల వేడితినా యేమైన భవ
పరవశమున భక్తవరుల దూరితినా
భవపాశమును జెందితినా భద్ర
గిరి వరేశుడ నిన్ను మరువదలచితినా

ద్రోహి యనుచు నెంచబోకు పక్షి
వాహన నీవాడ బరుల కివ్వకు
సాహసమున విడువబోకు భవ
మోహాదులను జెంది మోసపోనీకు

పర మంత్రమె జీవనమురా నీ
చరణసేవ మాకు పరమమంత్రమురా
ఆసలేక సేవ జేసితిరా తూము
నరసింహుండ టంచు మొఱబెట్టితినిర

నాదనామక్రియ - ఆది

పల్లవి:

నిను నమ్మియున్నవాడను
నిను నమ్మియున్నవాడ నీరేజదళనేత్ర
చనువిచ్చి మాటాడవు సామి నానేర మేమి

చరణము(లు):

ఘనమయిన తాపత్రయము దినదినము యేచగానే
వినయముతోడ దెల్ప వినన ట్లున్నా విదేమి

శరణాగతుడైన మీ మరుపు జొచ్చిన నన్ను
వెరవకుమని ప్రోచు విధము జూపవదేమి

నగుమోము జూపి నేడు నాతో మాటాడవేమి
పగవాడనా నీకు తగునా జాగేల నయయ్యో

మొఱుగు తెర గదేమనవు బిరుదు పేదరికమా నా
తరమా నీదయ రాకున్న దరి జేర నయయ్యో

భారము నీదనుచు పరుల వేడగబోక
కోరినప్రాపు దాపు జేరియున్నాడ సామి

గరిమతోడుత తూము నరసింహదాసునకు
గురిగా ప్రాపైనాడవని నిన్నరసి సేవించినాడ

గానం: శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, కాకినాడ.

నాదనామక్రియ - ఆది

పల్లవి:

పాహి పాహి మాం రామ - పాహి పాహి మాం

చరణము(లు):

పాహి పాహి మాం లోకపాలనా ముకుంద శౌరి
మోహాలోభహారణ ముని - సమూహావరద శ్రీరామ

జనకజా మనోవికాస - ఘనకదంబ తనువిలాస
మునిజనాంతరంగవాస - వనధిశయన మందహాస

దుష్టరాక్షసవిరామ - శిష్టజనమనోభిరామ
ఘృష్టిరూప సుజనమనో - భీష్టద కోదండరామ

భద్రశైలవాస రామ - భద్ర తాపసోల్లాస
అద్రిజామనోవికాస - అంజనా సుతోల్లాస

ధీరవరగుణాఢ్య తూము - నరసింహదాసవరద
వేఱు శరణ మెఱుగ దివ్య - వినుత విగ్రహాభిరామ

నాదనామక్రియ - చాపు

పల్లవి:

ఎవ రేమన్నారురా రాఘవ - నీ న్నెవ రేమన్నారురా

అనుపల్లవి:

ఎవ రేమన్నారు యినకులతిలక - నా చెవిలోన దెల్పు
మా వల వారి దండింతు

చరణము(లు):

బాలురతో నాడి చాలయలసినావు
పాలిత్తు రమ్మన్న పరుగెత్తి డాగేవు

పిలిచిన బలుకవు నిలచి మాటాడవు
అలుకలు చేసెదవు ఆర్తశరణ్యా

ఇందు రమ్మని కర మంది పట్టినఁ బెనగి
చిందులు ద్రొక్కెద వెందుకురా సామి

ధరణిని నరసింహదాసుని వెంట నీ
వర లేక యున్నవాడ వనుచు నోరులేక

## నీరాజన హారతి

హారతి శ్రీశశిశోభితాననాయై జయ
హారతి త్రైలోక్య పరమ పావనాయై
కుంకుమ పంకిల వక్షాంకాయై
కరకంకణ కేయూరవిహారాయై
చారుహీరతరాంచిత హారాయై
శ్రీమన్నారాయణ వక్షవిహారాయై

హాటకాంబర భూషణాలంకృతాయై
శతకోటి భానుతేజనిభ కిరీటాయై
నారదాది మౌనిబృంద వందితాయై
దివ్యవరచింత చరితానందితాయై
భాసుర శ్రీభద్రగిరి నివాసాయై
రామదాస పోషక విహారాయై

గానం: శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, కాకినాడ.

పంతువరాళి - చాపు (హిందోళ)

పల్లవి:

రామ! నీవాడసుమీ - యిక నన్ను - బాముల బెట్టకుమీ!

అనుపల్లవి:

రామ! నీవాడనై యేమని భువిలోన -
సామాన్యులతో నేనేమి దెల్పుకొందు!

చరణము(లు):

దిక్కు నీవె యంటిని - నా మదిలోన - మ్రొక్కి వేడుచుంటిని
ఒక్కసారైన నీచక్కనిమోము నా -
దిక్కుజూపవిది యెక్కడి చిత్రము

ఒరుల వేడనంటిని - నీ పాదముల - మఱువనే యంటిని
గరుడగమన నీకరుణ రావలెగాక -
మఱచియుండిన నాతరమా యాదివేల్ప

శక్తివంచన లేదుగా - నీ పైని యా - సక్తి తోడుత నుంటిగా
యుక్తినిజేసి నీభక్తులతోపాటు -
ముక్తిగతునిగా గానవ్యక్తుని జేయక

తిరము గాదు దేహము - వీడుటకన్నై - తరము గాదు మోహము
గురుతరశల్య సంగత మయిన దీనికై -
మురియుచు భక్తుల తెఱగు దెలియనైతి

మొర విన వేమిసేతు - నీ సంసార - భరము నే నెటుల ద్రోతు
గరిమతోడ తూము నరసింహుండను భక్త -
వరునితోడను నేమరకుండు రఘురామ

పున్నాగవరాళి - చాపు

పల్లవి

ఇంచుకైన నభిమానము లేదా యిది సమయము గాదా
కొంచెపు జనులిటు వంచనసేయ సహించియుండుట వాదా, రామ

చరణము(లు)

పంచశరుని గన్న పరమపురుష నీదు ప్రాపు నమ్మినజనుల
వంచనఁ జేసినఁ గొంచె మెవ్వారిదో
యెంచి చూడగరాదా, మర్యాద

ఉదరపోషణకు నీవిధముల జనుల నే నొదిగి వేడవలెనా
సదయమతివి నన్ను సాకిబ్రోవ నీ
హృదయమునను దోచలేదా తరిగాదా

సొగసుగ శ్రీభద్రగిరియందుఁ నెలకొన్న బిగువా లేకను నగవా
తగవా శ్రీనరసింహ దాసునిఁ బ్రోవఁ
దగవా యోహో రాఘవా, యిట లేవా

పున్నాగవరాళి - చాపు

పల్లవి:

దృష్టి తాకనేమో దివ్యమణులు చుట్టి ద్రిప్పి వెయ్యరె ప్రేమమీరను జగ
త్సృష్టికర్తయైన సుందరాకారునికి - చూపులబడలికదీరను - చెలి

చరణము(లు)

బంతులాడగ శ్రీమంతుని సీతను - వింతగ జూచిరి జాణలు చెలి
కాంతుని మించిన ఘన సుందరము జూచి - కామించి మీటిరి వీణెలు చెలి

కన్నులపండువుగాను సీతాపతిని గాంచిరి యువిదలు మ్రోవను మంచి
పున్నమచందురు బోలు మోము వాడి యున్నది నేడు జాగేలను చెలి

బాలుడు భద్రాద్రిపాలుడు సీతావిలోలుడు రఘుభూపాలుడు మంచి
తాలిమి నరసింహదాసుని రక్షించు నీలంపుకాంతి విశాలుడు చెలి

పున్నాగచంద్రిక - చాపు

పల్లవి:

ధన్యోహం బన గల్గెను నేడుగదా!

అనుపల్లవి:

ధన్యోహం బనగల్గె దశరథ తనయుని
దర్శనమున భవతాపత్రయము వీడి

చరణము(లు)

తీరైనహేమ ప్రాకారగోపురములు
చేరువ గౌతమి పాఱుట గని నేడు

భక్తజనుల నెల్ల ప్రార్థించి వారల
పదరేణువుల పైని వెదజల్లుకొనుటచే

రామచంద్రుడు దివ్యరత్న పీఠమునందు
రాజీవాక్షిని గూడి రంజిల్లుట గని

కనుగొంటి భద్రాద్రి ఘనమైన తోరణ
తృణ గుల్మాదులచేత దేజరిల్లగను

ధరణిలో నరసింహ దాసుడనగ నేడు
దగియుంటి నని మది దగిలి యుప్పొంగి నే

బిలహరి - ఆట

పల్లవి:

చెలియతో పూబంతు లాడెనే మనసీతతో పూబంతు లాడెనే
అలికులవేణి యహల్యశాపము బాపి
నట్టి శ్రీరాములు అతివేడ్కతో నేడు

చరణము(లు):

దొంతి అజాండమ బంతిగజేసి తా
వింతగనాడు శ్రీవిభుడు నేడిట మన

వేడుకతోడ నీరేడు జగమ్ములు
గూడ బంతిగ బట్టి యాడు నేర్పరి నేడు

దనుజాల బట్టి శోధనజేసి పువ్వులు
దునిమినగతి గోటదునిమి యాడెడు ప్రౌఢ

అంగనయై రిపుల బంధించి సురలకొసంగి
అమృతపు కలశ మంది యాడెడుజాణ

ధరణిని నరసింహదాసుని దొరయైన
ధరణిజాధిపుడు భద్రాద్రిరాఘవ విభుడు

బిలహరి - ఆట

పల్లవి:

మనుజాధముల వేడవలెనా - అవమానములకు నోర్వగలనా
(దు) తనువు నీ సొమ్ముగఁ దలచి యర్పణఁ జేసి -
వినుతించుచున్నట్టి వెలలేని నోట

చరణము(లు):

ఇమ్మహి మెప్పింప బ్రహ్మకు వశమా - తమ్మిచూలిం గన్న తండ్రి పరవశమా
(దు) యిమ్ముగా నీ పాదములు నా సొమ్మనుచు నెమ్మనములోపల
నమ్మితే కొనసాగ దారె న్నాళ్లపనికై యీగి యీ భువి

క్షధకోడి భువి గ్రామశునకమువలెను వెతఁ జెంది తిరుగ నావల నేమిగనను
(దు) అధముడని నా కన్నులకు నీ వగపడక యున్నావు మేలగు
సుధనుఁ జెందిన నామ మిక నెచ్చోట దాచెద వదియు గలుగగ

అభిమాన మొక యిసుమంతైన లేదా - రభసము జేసినిరాకరించేదా
(దు) అభయదాన మొసంగవే మును - నార్తులై మిము వేడువారికి
యిభవరద ననుఁ బ్రోచుటకు - నీకింత భారంబాయె ననుచును

అక్షీణ కరుణా కటాక్షమె చాలు - నక్షయ మౌ మాకు నదియె వెయివేలు
(దు) కక్ష సేయగ నేల నాకిక - రక్షకుడ వీవనుచు విధి మును
నక్షరంబులు నుదుట వ్రాసెను - పక్షివాహన నీవు గలుగగ

వాసవాదులు నిన్ను వర్ణింపలేరు - నాసరివారెల్ల నవ్వుచున్నారు
(దు) వాసిగా నిను గొలిచి యితరుల - వలెను వేసట నొందితే సం
తోషమా వినకుండు టిది యొక లేశమా నా దోసమా

డాసి శ్రీనారసింహదాసుని నింక - వేసార వలదనవేమొ బిరుదాంకా
(దు) గాసి బడి నీదాసజనములు గడుగృశించుచు నరుల సన్నుతి
జేసి వంచనబడుట నీకు విలాసమా దరహాసమా

బిలహరి - ఆది

పల్లవి:

భాగవతుల పాదరజము పైని జల్లుకోవలె
భాగవతుల సేవ మనకు భాగ్య మనుకోవలె

చరణము(లు):

గంగ కృష్ణవేణిలోన గ్రహణకాలమందున
పొంగి స్నానమాచరించు పుణ్యమునకు మించు నీ

మేటి పుణ్యదినములను మెచ్చి యిచ్చినట్టి యా
కోటి కన్యాదాన ఫలము కోరి గాంచినట్టి యా

భవనాశ మొందుటకును భక్తితో నొనర్చు నా
సవనశత మొసంగుఫలము సదృశమనగ బోలు నీ

భద్రగిరినివాసుని పాదపద్మయుగము మనము నా
భద్రమనుచును నమ్మియున్న పరమముఖ్యులయిన యా

పలువిధముల బ్రోచుటకును బ్రాపు దాపు గాను మున్
జెలగి నారసింహునకును జీవనముగనున్న యా

బిలహరి - చాపు

పల్లవి:

కాచి ప్రోచిన మంచిదే
నాచేతను గాదన్న మఱిమంచిదే

అనుపల్లవి:

ఆచి చూచి నాథ నరసి నే నిన్నాళ్లు
దాచుకొన్న దొడ్డధనము చందమున

చరణము(లు):

బాలుఁడు వీడు నీపాలబడ్డందుకు
నేలుకొన్నను ఖ్యాతి చాలగల్లుగాని

పతితుల బ్రోచెడి పంతము దెలిసెను
అతిమోదమున నన్ను నాదరించిన జాలు

నమ్మిన విడనాడు న్యాయము దెలిసిన
సమ్మతితోడ సీతమ్మనైన గొలుతు

కూరిమితో తూము నారసింహుని బ్రోచు
భారము నీదని పలుమారు వేడితి

బిలహరి - చాపు

పల్లవి:

నీమోము జూపినఁ జాలు - రామ - నిరతము మాకు వెయివేలు
తేజ కస్తురిబొట్టుతీరు - మాటి మాటికి - మది గనగోరు

చరణము(లు):

మెఱపుటద్దములను గేరు మంచి - సరసంపు చెక్కుళ్ల తీరు - గల

కన్నులఁ గాటుక గుల్క నీ - కరుణారసము - నాపయిఁజిల్క - రామ

శ్రీభద్రశైలవిహారా - యాశ్రితజన బృంద మందారా - రామ

ధరణిజ వరచిత్తహారా - తూము - నరసింహావన కరుణాపూర - రామ

బిలహరి - చాపు

పల్లవి:

భద్రాచలనిలయ మాం పాలయ పావనబిరుదే దయ నీదయ
అద్రిజానుత హాటకాంబరధర రుద్రభయహరణ కాద్రవేయశయన

చరణము(లు):

దాసోహ మనుటకు దారి దెలియదాయె
వేసము దాల్చిన వేసారుటాయె

కరుగదాయె మది కరినత్వ మేమొ
కరుణ జూచి నన్ను కాపాడవైతివి

వరదరామదాసుడని యనుటాయె
వరము లొసగకున్న మఱి తాళడాయె

బిలహరి - చాపు

పల్లవి:

శరణాగత పోషణా దాసర్చిత
చరణ సద్గుణసాగరా

అనుపల్లవి:

దరి నీవే యని వేడ దయ జూడరాదా
కరుణతో రక్షింప గతి నీవెకాదా

చరణము(లు):

పిలిచిన పలుకవు బిరు దదిగాదా
యలుక లేటికి బ్రోవ వది మరియాదా

పగవాని రమ్మని పాలింపలేదా
అగడుచేసిన నీకే అపకీర్తిగాదా

మనవి దెల్పినను నీమది జాలిగాదా
ఘనముగ రక్షింప గడుదయరాదా

వరభద్రాచల రఘువర యాది లేదా
యరసి రక్షించుట కది నీవెకాదా

కరిమొర విని వేగ గరుణించ లేదా
కరుణతో నరసింహాం గరుణింప రాదా

బిలహరి - రూపక

పల్లవి

ఇటువంటిసేవ మన, కెందైనఁ గలుగునా
పటుతరమైన రాఘవ ప్రభుసన్నిధినే గాక

చరణము(లు)

తేటకస్తురి నుదుట - నీటు గులుకుచుండ
పాటకాంబరుడైన శ్రీ - హరి సభయందునెగాక

ఆడుచు నాదమున - బాడుచు నెదుటను
వేడుచు నామది - గూడియుండుటె చాలు

వాసిగ భద్రశైల - వాసుని దాసాను
దాసుడౌ నరసింహ - దాసావనుని గనకున్న

బిలహరి - రూపక

పల్లవి

నోరూరు గదవె శ్రీరాముని దలచిన నోరూరు గదవె
పాలు మీగడ మేలిచెక్కర - చాలమెక్కిన పోలికను

చరణము(లు)

మేరు సమధీరు జగదా - ధారు శ్రీరఘువీరు దలచిన

కూరిమితో నరసింహదాసుని - జేరు రామునిపేరు దలచిన

భైరవి - ఆది

పల్లవి:

స్వామి నా మొర వినకున్నావేమి - రామస్వామి
కామజనక సుత్రామవినుత సుమధామ భద్రగిరిధామ రామ

చరణము(లు):

చలవా పిలిచిన పలుకవు ని - శ్చలమా - అలుక తేల భవ
జలధిలోన నే నిలుకడ దప్పి - నిను బలుకరించితిని

ఘనమా నను బ్రోవవె యిది - దొరతనమా మును నీ కథలెల్ల వినమా
చనువు మీరి నే వినయముతోడుత - బనివిని నీమృదుపదములు గొలిచితి

భారమా నను బ్రోచుటకును దు - స్తరమా అరచేసిన నాతరమా
సిరు లిడి శ్రీనరసింహదాసు నను - కరుణబ్రోతువని కడు నమ్మితి

భూపాల - ఆట

పల్లవి:

లేర నాపాలి శ్రీవీరరాఘవ లోకాధార మాధవ శౌరి లేరా
కారుణ్యసాగర కలుషవిదూర ననుఁ గరుణింతువు వేగ లేరా

చరణము(లు):

అత్రి వసిష్ఠాది మునులు మీకృపగోరి పాత్రులై యున్నారు లేరా
పద్మమిత్ర వంశోద్భవ నీరదగాత్ర పవిత్ర చరిత్ర లేరా

వెల్ల లేనుగు వచ్చి వాకిట నున్నది నల్లని నాసామి లేరా
కల్లగాదు జగమెల్ల నేలెడి రఘువల్లభ యిక నిద్ర లేరా

అభ్యంగనము నీకు నమరంగ జేసెదు ననువైన వేళాయె లేరా
సభ్యులందరు గూడి సాక్షాత్కరించిరి సంశయములు మాన్ప లేరా

పరమభక్తులు నిన్నుఁ బ్రార్థింపుచున్నారు పన్నగాధిపతల్ప లేరా
వరభద్రాచలమున శరణాగతత్రాణ బిరుదు బూనిన తండ్రీ లేరా

నిరతము సంసారభరము బాపెడి భక్తవరద సీతారామ లేరా, తూము
నరసింహదాసుని వెరవకుమని వెంట దిరుగువేళాయెను లేరా

(మేలుకొలుపు) భూపాళ

పల్లవి:

మేలుకో సుగుణాలవాల జానకిలోల భక్తపాల నిదుర మేలుకో
వాలాయముగ నన్ను పాలించువేళాయె వైకుంఠవాసుడ మేలుకో

చరణము(లు):

భేరి మృదంగాది భీషణవరములు ఘోరుగలుగ సాగెమేలుకో
తీరైన కస్తూరి తిలకము జారెను తీర్చి దిద్దవలె మేలుకో

తారలు తెల్లనై తెల్లవారెనది వారిజాక్ష యికమేలుకో
తీరైన ముత్యాలహారమువలె దీపతేజము గన్పడె మేలుకో

తూరుపునను మంచితీరుగ రవికాంతి జేరిమించసాగె మేలుకో
కారుణ్యసాగర కమనీయ కటిసూత్ర హారమకుట ధరమేలుకో

భరతుఁడు మీపాద భక్తుఁడు శ్రమించు పాదుకలను దెచ్చె మేలుకో
వరదుడవై నీవు ధరణిజగూడి యీధర యేలుదువుగాని మేలుకో

స్థిరముగ భద్రాద్రి పురమున వెలసిన శ్రీరఘునాయక మేలుకో
నరసింహదాసుని యరలేక రక్షించు పరమపావన నీవు మేలుకో

భైరవి - ఆట

పల్లవి:

అపరాధి నపరాధిని రామయ్య, నే

అనుపల్లవి:

అపరాధి నపరాధి నపరాధి నోరామ
నెపము లెంచక ప్రోచు నెరదాత వీవె

చరణము(లు):

దిన మెనిమిదిజాముల నొక్క గడియయైన
మనసు నిలిపి నీదు మహిమ వర్ణించి
ఘనులసంగతిఁ గూడి కాలముఁ గడవక
కడు మదమున ముందు గననైతి నకటా

అరిషడ్వర్గముచే నలసటఁ జెందుచు
దురితములకు లొంగి దుఃఖ మందుచును
పరమభక్తులఁ జూచి పరియాచకముఁజేసి
అరసి సద్గురు నెరుగనైతి గటకటా

వాసిగ భద్రాద్రివాసుని దాసాను
దాసుఁడనఁగ భువి భాసిల్లి వేడు
ఆశచే నరసింహదాసుఁడనై భవ
పాశము లెడ జిమ్మ్రి దోసిలొగ్గితిని

భైరవి - ఆది

పల్లవి:

కోదండపాణి యదుగో! కోదండపాణి యదుగో!

అనుపల్లవి:

ఆళి సముదయముల వదలించెడు బల్
తళుకు ముంగురుల బెళుకు గలుగువా డదుగో

చరణము(లు):

కోటిరవిప్రభ దీటుగొనిన బహు
తేటగలుగు కిరీటము గలవా డదుగో

తీరుగ కస్తూరితిలకము మెఱయగ
చాల భ్రూయుగముపై సైగలు గలవా డదుగో

చందురురుచి గడు మందముజేసెడు
పొందు గలుగుమో మందము గలవా డదుగో

సారసములుగడు సరకుగొనని కరుణా
రసములు గల కన్నులు గలవా డదుగో

వెన్నెల నీనెడు సన్నపునగవుల
చెన్నలరెడు నాపన్నరక్షకు డదుగో

ఎట్లు చూచినను యినకులసోముని
యట్లుదోచు చొకట్లు మెఱయువా డదుగో

కంబుకంఠమున ఘనరుచి గల ర
త్నంబు మెఱయ శ్రీరఘుకులతిలకుం డదుగో

మేలిమివక్షమున మించుహారములు
చాలముత్తియపు సరములు గలవా డదుగో

కరయుగముల వరశర చాపంబులు
తిరముగ దాల్చిన గురువీరుడువా డదుగో

కదలక కుదురుగ జగములు దరమున
పదిలముగా నిడి పాలించెడు వా డదుగో

నాలుగుమొగములబాలుని గన్న వి
శాలనాభి గుహజాలము గలవా డదుగో

జాంబూనదమయచేలము మెఱయగ
అంబుజ మనగ ముఖంబు గలుగువా డదుగో

ధరణి సహితుడై దాసుల బ్రోచెడు

(మంగళహారతి) భైరవి - ఝంపె

పల్లవి:

మంగళం రాధా భుజంగాయ వరవల్ల
వాంగనా సురత ప్రసంగాయ తే
మంగళం భవతు సర్వాంగ సౌందర్యసంగాయ సతత ని
స్సంగాయ తే మంగళం తే నిత్యశుభమంగళం

చరణము(లు):

జారాయ నవనీతచోరాయ భక్తాను
కారాయ సులభావతారాయ తే
ధీరాయ బుధజనోద్ధారాయ కైతవకి
శోరాయ మోహనాకారాయ తే

గోపాలకులరత్న దీపాయ దీపిత క
లాపాయ మృదుల కలాపాయ తే
పాపాదనోదనాయాపార సచ్చిత్స్వ
రూపాయ వీరప్రతాపాయ తే

నీలాలకాజాలఫాలాయ పాలిత కు
చేలాయ తపనీయచేలాయ తే
బాలాయ సుగుణాలవాలాయ సుమనోవి
శాలాయ వేణుగోపాలాయ తే

భైరవి - త్రిపుట

పల్లవి:

పుట్టఁగానే సెలవా - యీ భువిలోన -
బుట్టఁగానే సెలవా

చరణము(లు):

పుట్టు చావు లేని గుట్టుఁ దెలిసి హరిని
గట్టిగా మదిలోనఁ - గట్టి వేయనివాఁడు

మూటి నణచి వేగ - మూటి మూటినిఁ దెలిసి
మూటి నేకముఁజేసి - మూల మెఱుగనివాఁడు

భేదములకుఁ బాధైన కామములను
శోధించి తెగద్రుంచి - శుభము లందనివాఁడు

పరగ శ్రీహరికథఁ బాడకయాడక
ముఱియుచుఁ దిరిగెడు - మూర్ఖపు జన్మము

చాల జాలకము సం - సారమే స్థిరమని
దాలిమి భద్రాద్రి ధాముఁ గొల్వనివాఁడు

గారవమున - తూము నారసింహదాసు
తారకనామముఁ - దలచుచుండనివాఁడు

మధ్యమావతి - ఆట

పల్లవి:

కలడో లేడో - శ్రీరాముడు - గలడో లేడో
కలడో లేడో నన్ను గన్న శ్రీరాముడు

చరణము(లు):

తడిసి వానలకును - జడిసి వేసట నొంది
కడు వేడ్క రమ్మన్న - ఘనుఁడు రాడాయెను

ఉబ్బలిలో దారి తబ్బిబ్బును జెంది
బొబ్బపెట్టినఁగాని గొబ్బున రాడాయె

చూడు నేడు నీతోడనె యుందు న
న్నాడు నేడు వానిజాడ లేదాయెను

నిరతము భద్రాద్రిపురమున నెలకొన్న
శరణాగతత్రాణ బిరుదాంకు డగుతండ్రి

కరుణతోడుత తూము నరసింహదాసుని
ఆరసి రక్షించెడు నల సీతాపతి నేడు

మధ్యమావతి - ఆట

పల్లవి:

సెలవా మాకు సెలవా

అనుపల్లవి:

సెలవా మాకిక జలజసంభవమతీ
జలధర గాత్ర సజ్జన మునిస్తోత్ర

చరణము(లు):

సుందర వదనా సుందరలోల
నంద నందన గోవింద సదానంద

వనజాతనేత్ర పావననామ రిపుభయ
కనకచేల వరద వైకుంఠపురవాస

బుధజన వందిత పూజిత పదపద్మ
మధుసూదనానంద మందరాచలధర

దుర్మదాంతక భక్త నిర్మలలోల
ధర్మ సేవిత రామదాస విలాస

నగరాజోద్భవ నుత నగవైరి సన్నుత
నిగమసేవిత భకనరసింహాపూజిత

మధ్యమావతి - ఆది (చాపు)

పల్లవి:

స్వారి వెడలెను - రాముడు స్వారి వెడలెను
సారసభవ రుద్రామరు లెల్లను - జేరికొల్వ శృంగారముగా నిదె

చరణము(లు):

కనకకిరీటకాంతి మీర ముంగురులు జార! కస్తూరి తిలక మింపుగులుక
కనుగొనలను కృపఘనముగ చిలుకగ దనరిన చిరునవ్వున సుధ గులుకగ

కంబుకంఠమునందు మంచికౌస్తుభమణి ముదంబున కాంతితోడ మించి
డంబుగ వెడద యురంబున సుమణియుతంబగు భూషణతతి ఘృణులీన

బంగారు చాయ పటముతోడ మేఘాల ప్రభలు శృంగారముగ మేలమాడ
రంగుగ శ్రీపదరాజీవములు చెలంగగ బుధజనసంగతి వెదకుచు

శరచాపములు యిరుకేల గురుతుగ దాల్చి తురగారూఢుడై యింపుమీర
దొరతన మంతయు గురుతుపడగను సరస లక్ష్మణుడు సంభాషింపగ

భూరిమహిమ సొంపుమీర భద్రాచల విహారుడు వనమునందు జేర
నారసింహదాసావను డితడని కోరి జనములు చేరి కొల్వగను

మధ్యమావతి - ఆది

పల్లవి:

కర్పూర హారతు లివ్వరే, శ్రీరాములకు
కర్పూర హారతు లివ్వరె నేర్పుమీరఁగ మీర
లోర్పుతోడుత గందర్పునిఁ గన్నతండ్రికి

చరణము(లు):

పున్నమ చంద్రుని గేరుచున్న నగుమోమువాని
గన్నుల గాంచి మిగుల సన్నుతు లొసగజేసి

ఫూని భుజంగరాజుకైనఁ బొగడంగ రాని
వాని నేమరక యిపుడు ధ్యానించి శ్రీపాదములకు

పంకజముఖులు కరపంకజములు సాచి
పంకజనాభునిమ్రోల సంకీర్తనములుచేసి

కోరి సేవించువారికిఁ గోరిక లిచ్చి ప్రోచు
ధీరుఁడైనట్టి రఘువీరున కిపుడు మీరు

మీరి భద్రాచల విహారుడై నేడు తూము
నారసింహుని దరిజేరి ప్రోచెడిస్వామికి

మధ్యమావతి - ఆది

పల్లవి:

చూచి సేవింతము రారే -శ్రీరాములను - జూచి సేవింతము రారే
రాచవాడైన కమలలోచను పదపద్మములు

చరణము(లు):

సీతతోడుత రత్న సింహాసనమందుఁ
జేతో మోదంబుతోడఁ జెలువొందు రామచంద్రుని

రాతి నాతిగఁ జేసి - వాతాత్మజుని మదికిఁ
బ్రీతి నొసగినట్టి - సీతేశు పదపద్మములు

బంగారు మంటపాంతరంగమున ను
ప్పొంగి కూర్చున్న రఘు - పుంగవు పదపద్మములు

సంగతితోడ మౌని పుంగవులెల్ల సత్ప్రి
సంగముసేయ విను - సీతాంగన పదపద్మములు

ఛత్రచామరులు సుమిత్రాత్మజాదు లెల్లఁ
బాత్రులై దశరథ - పుత్రుని పదపద్మములు

రుద్ర ప్రముఖులెల్ల - భద్ర మనుచు గొల్వ
భద్రాచలేశు పదపద్మము లేమఱక

సారసనేత్రు తూము - నారసింహదాసునిఁ
జేరి బ్రోచెడు రఘువీరుని పదపద్మములు

గానం: శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, కాకినాడ.

(మంగళహారతి) మధ్యమావతి - ఆది

పల్లవి:

జయమంగళం నిత్య శుభమంగళం - మా తల్లి సీతమ్మకు

అనుపల్లవి:

జయమంగళం భక్తజనులకు శుభములు -
దయసేయునట్టి మా తల్లి సీతమ్మకు

చరణము(లు):

అందెలు పాదారవిందము లందున
పొందుగమ్రోయు నాసుందరి కన్యకు

తళుకుమోమున మంచి తిలకము మెఱయగ
మొలకనవ్వుల ముద్దులొల్కు సీతమ్మకు

తాటంకరుచులెల్ల మాటిమాటికిని
ధాటి వహించు సుధాంశుసోదరికి

ప్రేమతో భద్రాద్రిరాముల నేరక
కామించి ప్రోచెడు రాములరాణికి

వాసిగ నరసింహదాసుని హృదయ ని
వాసుడౌ శ్రీశ్రీనివాసుని దేవికి

మధ్యమావతి - ఆది

పల్లవి:

దయానిధే! దయ యేదె రామ!

అనుపల్లవి:

కుయ్యో మొఱ్ఱో యన నయ్యా విన వదే
మయ్య రామయ్య - నా కుయ్యాలింపగదయ్య

చరణము(లు):

పూర్వాకృతముచే దురాశలను బడి
పరార్థ మెఱుఁగని దురాత్ముఁడనో

వృథాభిమానుఁడ క్షుధార్తుఁడను బె
న్నిధానమని సన్నిధానమె కోరితి

భవాత్మ కాశ్రిత భయాపహార సాంబ
శివార్చిత నారసింహ మనోత్సవ

మధ్యమావతి - ఆది

పల్లవి:

నేడుగదా నా జన్మ సఫలముగ - నిన్ను జూడగంటి
నీడజవాహ విహారా నే - నీవాడను వీడను ఓడననుటచే

చరణము(లు):

ఎంద రెన్ని దెల్పిన వినకను నీ - సుందర మగు మూర్తి
పొందుగ నామది డిందుగొల్పి భవ - బంధము విడ నానందముతోడుత

భూసురులును ధర భూపతులును బహు వాసిగ గొల్వగను
భాసురమగు సిం - హాసనమున నింపారుట గని సురభామిను లాడగనే

తీరుగఁ బెండ్లి కుమారుడై వరధారుణి నందనతోఁ జేరి
మెఱపి తలంబ్రాలు పోయగను - కోరి జూడ మీవార మనుటచే

వరభద్రాచలపురమున సీతా - వరుడ వనగ వెలసి
ధరణిలోన నీదాసులకును బహు - దాపయి ప్రాపయి దయ నేలుదువని

పరమదయాళుడవని మును విను నా - పలుకులు నిజమునుమీ
వెఱవకుమని నీకరుణతోడ తూము - నరసింహాఁయు నను రమ్మనుటచే

మధ్యమావతి - చాపు

పల్లవి:

ఎందు కలిగినావు దెల్పరా రఘునందన నీ వెందు కలిగినావు దెల్పరా
ఎందు కలిగినావు దశరథనందన గోవింద శౌరి

చరణము(లు):

ఇందిరామనోహరా ని - న్నిందు రమ్మని వేడుకొంటె
శరణుజొచ్చినాడ నన్ను - జేకొని రక్షించుమంటె
పన్నగాధిపశయన సుప్ర - సన్న సన్నుతలోచన
అంజనాసుతసేవిత రిపు - భంజనా కంజాతలోచన
కన్నెడ చేయక నన్ను కరుణతో గాపాడుమంటె
మ్రొక్కి మ్రొక్కి వేడిన నా - దిక్కు జూడకను నీ
అందమైన నీ పదార - విందములను జూపుమంటె
పంచశర శతకోటి సుందర - కాంచ చేలా విశాల
పంచదార బెట్టిద మో - మించుక జూపుమంటె
కుందకోరకరదన ముని - బృందమానస సదన
వాసవసన్నుత చిద్వి - లాస దాసమనోవికాస
అంగజారినుతాప్రమేయ - భృంగ చికుర శుభానుషంగ
మేరుధీర సమాన జగదాధార ప్రణవాకార నే డీ
కేశవాచ్యుతా ముకుంద - యీశ భవపాశాచ్యుత నీ
కందరాభ శరీర హృతదశ - కంధరాదరకంధరా నీ
దందశూకవిరోధి వాహన - బంధమోచన పాపహర నీ
వారినిధి గంభీరవర సుకు - మార కౌస్తుభహార నే డీ
ఖరమురాసురభీషణా కర - కంఠయువతీ భూషణా నీ
మిత్రపూజ కులాబ్ధిచంద్రసు - మిత్ర తనయాగ్రజ నీ
శంకరప్రముఖాభి వందిత - పంకజాక్ష జనార్దన నీ
ఎన్నివిధములనైన నే నీ - కన్న పరులను వేడసుమ్మి
నారదాది మునీంద్రపోషా - నారసింహ మనోవికాస

మాంజి - ఆది

పల్లవి

రామా నీదయ రాదా పూర్ణకామా నీమది లేదా

అనుపల్లవి

సజలజలదశ్యామా జగదభిరామా భద్రాద్రిధామా యో రఘు

చరణము(లు)

ఏల నాతో జాల మేల కరుణాలవాల దాసపరిపాలా యో రఘు

వాదా నీకృప లేదా సమయము గాదా యిది మరియాదా యో రఘు

భూషానవరతతోషా నరసింహపోషా మానుషవేషా యో రఘు

మారువ - ఆట

పల్లవి

ఏమి తోచ దేమి యుపాయమె రామయ్య నా
కేమి తోచ దేమి యుపాయమె

చరణము(లు)

స్వామి నిను నేను ప్రేమఁ బిలిచిన
నా మొరాలకింప వేమి రామయ్య

ఎన్నటికిని నిన్నుఁ గన్నుల జూతు
పన్నగారాతిపాలనా రామ

చారువర్ణ మేఘశ్యామ సుందరా
కార యో రఘువీరా ధీరా

భద్రగిరి రామభద్ర మునిజన
భద్రదాయక శ్రీయద్రిజాతవినుత

సూరిజనమందార చర తూము
నారసింహదాస పోషణా

మారువ - ఆట

పల్లవి:

రామనామపంజరమే యిల్లాయెను - రమణులార చూడరె
ప్రేమమీర రామదాసులందరు మాకు - బ్రియమైన బంధువర్గంబైరి నేటికి

చరణము(లు):

బహుజన్మములకు నే పరమభక్తుల పాదపంకజముల గొల్చుచు
బహుగతులను వాని బ్రార్థించి కరుణకు పాత్రుడనైయుండు భాగ్యము నేటికి

గంగ కృష్ణవేణి కావేరి గౌతమిగా గల తీర్థములఁ బొంగి స్నానముజేయ
బంగారమును కొంత రంగుగ దివిజుల కొసంగిన ఫల మేమొ

వారణాద్రి ప్రయాగ భద్రాద్రియు వాసిగ శ్రీరంగము
కోరి సేవించిన కోవిదులకు తూము -
నారసింహదాసునని మ్రొక్కుచుండెడు

ముఖారి - ఆట

పల్లవి

నిద్దుర బుచ్చరే శ్రీరాముని నిద్దుర బుచ్చరే

అనుపల్లవి:
నిద్దుర బుచ్చరే ముద్దియ లందఱు
సద్దికతో జేరి ముద్దులరాముని

చరణము(లు)

మేలిమి యగునట్టి డోలికయం దుంచి
నీలనీరదవర్ణు జోలల పాడుచు

వాటముగా మంచిబోటులుచే వీణె
మీటుచు మేలెంచి పాటలు పాడుచు

పంకజనేత్రుని సంకీర్తనలు మీ
రంకించి పాడుచుఁ బంకజముఖులార

తీరుగ భద్రాద్రి చేరువ గౌతమి
తీరమునను యిరవార వెలయువాని

వేరుసేయక తూము నారసింహుని బ్రోవ
భారకుఁడౌ రఘువీరుని నేఁడిదె

ముఖారి - ఆట

పల్లవి:

పూజ సేయరే బంగరుపూల, పూజసేయరే
పూజ సేయరే రాజ రాజతనూజుని, రవికోటితేజుని రామునిపదములకు

చరణము(లు):

సారసగంధులు సారసములు దెచ్చి
సారసాక్షుని పాదసారసములకును

తుంటవిల్తుని గన్న తోయజధరునకు
అంటినభక్తి గోరంట పువ్వులు దెచ్చి

వింతగాను చేమంతిపువ్వుల శ్రీ
మంతుడైన లక్ష్మీకాంతుని పదములు

జలజాక్షు లందఱు జలధరదేహుని
సలలితముగ లక్ష్మీ తులసి దళములను

వాసిగ భద్రాద్రి వాసుండు నరసింహ
దాసుని హృదయ నివాసుండె యున్నాడు

ముఖారి - ఆది

చరణము(లు):

రాజకుమార పరాకు - రఘు - రామ! శ్రీరామ పరాకు
రాజీవనేత్ర పరాకు - భక్త - రాజీవమిత్ర పరాకు
కాకుత్స్థతిలక పరాకు - నవ - కస్తూరితిలక పరాకు
కందర్ప జనక పరాకు - భక్త - కాయ మునిగేయ పరాకు
యిందువదన పరాకు - దశ - స్యందననందన పరాకు
భద్రాద్రినిలయ పరాకు - రామ - భద్ర సురేశ పరాకు
రుద్రాదివినుత పరాకు - లోక - క్షుద్ర సంహార పరాకు
నరసింహపోష పరాకు - జగ - న్నాథ మహాత్మ పరాకు
మహారాజ కుమార పరాకు - రఘు - రామ శ్రీరామ పరాకు

ముఖారి - ఆది

పల్లవి

రారా రఘునందన బిలిచినఁ బల్కవేర భక్తచందనా
రారా నను గావవేరా యనిపిల్వ గారడమేల కమలామనోహర

చరణము(లు)

సాకేతపురవాస నీకేల దయరాదు
లోకువగా నెంచి వ్యాకులపెట్టక

వందన మిది సనందనార్చిత నీదు
మందహాస మోము చందము జూపరా

బాగు బాగాయెను బగవాఁడనా నీకు
నాగడముగ జూచి జాగేలచేసేవు

మోమాటేమియు లేక మోమైనఁజూపక
బాముల బెట్టెదవేమొ యోర్వజాల

గరిమతోడుత తూము నరసింహదాసుని
మరువక బ్రోచె వరభద్రాద్రివాస

ముఖారి - ఏక

పల్లవి:

నిదుర బోనియవె రాముని! సీతమ్మ నీవు! నిదురబోనియవె రాముని!
నిదుర బోనియవె రాముని! మదవతి వానిమనసు రంజిల్ల!

చరణము(లు):

భండనమున బలుదండి దానవులను
ఖండించి బడలె వేదండయాన యిక

ప్రక్కను జేరి వాని చెక్కిలి నొక్కుచు
చక్కగ మరుకేళిఁ జొక్కించకను నిక

పొందుగ భద్రాద్రియందు వెలయు రఘు
నందనుని సేవ నంది సేయు వేగ

కులుకు గుబ్బల తళుకుఁ జూపకే
అలుకఁ జేయవే అలినిభవేణి

నేరుపుతో తూము నరసింహుని వెంట
జేరి తిరిగి నిదుర జాలకయున్నాడు

మోహన - చాపు

పల్లవి:

హెచ్చరికై యుండుడీ దిక్పతులార

అనుపల్లవి:

హెచ్చరికై యుండు డెలమి రాముండు నే
డిచ్చట సీతతో నింపొంద శయనించె

చరణము(లు):

పూలపాన్పుపైని పుండరీకాక్షుండు
వాలాయముగ నేడువసియుంచి యున్నాడు

భక్తజనములు గూడి పదములు పాడఁగ
బంకజనాభుఁడు పవళించి యున్నాడు

కూరిమితో తూము నారసింహుని మదిఁ
జేరి రాముఁడు శేషశయనుఁడై యున్నాడు

మోహన - రూపక

పల్లవి:

జాగేల హొందెదరు సఖియలారా మీరు
స్వామి వేంచేసెడు సమయ మిదె కొమ్మా

చరణము(లు):

అదిగో కాహళరవము యదిగో భేరీనినద
మదిగో మురళీనాద మదిగో వినరమ్మ

బృందారకముని బృందస్తవము లవె
అందంద విననయ్యె నదిగో గనరమ్మ

అశ్వధాటి ధూళి యదిగో మిన్నందెను
విశ్వ మేలెడు విభుఁడు వేంచేయునమ్మా

అదిగో ముక్తాఛత్త్ర మవిగో వింజామరలు
అదిగో తురగరాజ మదె చూడరమ్మా

మీరి శ్రీభద్రాద్రి వీరరాఘవశౌరి
నారసింహుని బ్రోవ నదె వచ్చెనమ్మా

యదుకుల కాంభోజి - చాపు

పల్లవి:

సెలవా మాకిక - సెలవా రామయ్య

అనుపల్లవి:

సెలవా మాకిక శరణాగత వర - భరణా భవతరణా రామయ్య

చరణము(లు):

కలలోనైనను గలిమి గోర నిను - గన్గొన గోరెదను రామయ్య

చరణాబ్జంబుల జాడక నిముషము - సైపలేనుగదవె రామయ్య

కరుణమాలి నను బ్రహ్మ యీగతిని - గావించెను గదవె రామయ్య

ఏమి సేతు నేనెట్లు సైతునిక - నేమిగతింయో గదవె రామయ్య

నానోముఫలము లిటులాముల బెట్టగ - స్వామి యేమనందు రామయ్య

నిన్నువిడిచి చనుటకు నామది - రాకున్నది యేమిసేతు రామయ్య

ఎన్నివిధములను నిన్నెకానిమఱి - యన్యమెఱుగ గదవె రామయ్య

మరలవత్తు నామనవిదె గైకొని - మది దయ యుంచదగె రామయ్య

వరభద్రాచలపుర రఘువర నిను - వదల జాలమేల రామయ్య

శరణు శరణు మాశరణిదె రఘువర - కరుణాద్యాభరణా! రామయ్య

గరిమతోడ నరసింహదాసునకు - గతి నీవెకావె! రామయ్య

యదుకులకాంభోజి (ఆనందభైరవి) - ఆది

పల్లవి:

రామ రామా యన నోరు రాదటే - ఓ మనసా!
వేమరు రుచులెల్ల గోరుచు - వెఱ్ఱివై తిరిగెదవు గాని

చరణము(లు):

ఎక్కడి తలిదండ్రులూ నీ కెక్కడి యన్నదమ్ములు
యెక్కడైన గూడ రారు వట్టిభ్రమ లింతే గాని

సారము లేనట్టి యీ సంసారము దరింపలేక
పూరి సేయనట్టినరులను - చేరి వేడకొనెదుగాని

నేను నావా రనుమాట - నిజముగా నెరనమ్మి దురభి
మానివై తిరిగేవు ముక్తి - మార్గ మింతైన గానవు

చక్కని వనితల జూచి నిక్కి విఱ్ఱవీగి యెంతో
మక్కువచే జిక్కి వెఱ్ఱి - మమతల దిరిగెదవు గాని

చేరరాని వారిచెంత జేరి కారుమాటలాడి
యూరక పొద్దు గడపెదు - నారసింహదాసు గూడి

యదుకులకాంభోజి (కన్నడ) - ఆది

పల్లవి:

కుశలమా భద్రాచల నిలయుడు

అనుపల్లవి:

కుశలమా రవికుల శుభవార్తలు
విశదముగా వినవేడుక గల్గెను

చరణము(లు):

కుశలమా రఘుకులశేఖరునకు
వసుధాత్మజయగు వారిజనేత్రకు

ప్రేమ రావణుని ప్రియసుతు దునిమిన
స్వామి కోవిదుడు సౌమిత్రి కచటను

వనధి దాటి రఘువరుసతిఁ గనుగొని
పని వినివచ్చిన పవనాత్మజానకు

భయముతోడ ద్వార - పాలకులై సుర
చయము కెక్కుగగు జయవిజయులకు

పరమభక్తిగల భావజ్ఞులు శ్రీ
వరుని స్వజనులగు వైష్ణవ నివహాము

అరసి రాత్రి పగలనక యూడిగము
వరుసఁజేయు పరివారములకు నెల్ల

జనన మరణములు సరకుగొనక హరి
గనుగొని ధన్యతఁ గను నిజదాసులు

చుట్టుకోవెలల సొంపగుస్వాములు
గట్టుపై వెలసిన ఘనులు నృసింహాంలు

అందముగా పురి ముందర నెలకొను
సుందరమగు గోవిందరాజులకు

భూజములును వరపుణ్య గౌతమియు
రాజిల్లు నగరము రథగోపురమును

మేలివ్యజనములు మించు ఛత్రములు
చాలుభేరియును సరసనవుపతులును

ఘనతరమగు పరికర యుగ్రాణము
అనువుగ రామకల్యాణమంటపము

తరముగాని సుందరతచేత బహాం

రంగుగ పైడిచెరంగు పుటముగల
అంగజనిభుడగు రంగనికిని బహాం

రామనామ మధురామృత సారము
ప్రేమగ్రోలు శ్రీరామలింగునకు

మొనసి దాసులకు మోక్షమిచ్చుటకు
దనరియున్న ద్వాదశి మంటపమును

సంపద లొసగెడు స్వామి సీతయును
యింపొందెడు పవళింపు గృహమునకు

లీల భద్రగిరి నేలు రాఘవు
శాలార్థము కరి హయ చయములకును

తప్పక జనకజ స్థానమునకు కడు
నొప్పుగుచుండెడు నుష్ణజలములకు

సారరహిత సంసారపయోనిధి
వీరి దాటుటకు మెలగు నావలును

చెలగి తూము నరసింహదాసునకు
బలుపొపగు శ్రీభద్రగిరీశుడు

యదుకులకాంభోజి - ఆట

పల్లవి:

ఆరగించవయ్య రాఘవ అతివతోడను నేరములెంచక
ఆరగింపవయ్య మంచి అరటి పండులు చెఱకు పానక

చరణము(లు):

దోరమామిడి ఫలములు పనసతొనలు మంచి తేనెచెక్కెర

ఊరుగాయ పెరుగు చలిది తీరు పులియోగిరము తిరువీన

పాలు మీగడ కండ చక్కెర బంగరు గిన్నెలతోడ నే

దాసమానసాంబుజ వికాస శ్రీభద్రశైల నివాస నీ

భూసుతాధిప నారసింహ దాసపోషక దాశరథే

యదుకులకాంభోజి - ఆట

పల్లవి:

చాలదా రాములసేవ దొరికిన చాలదా - రంగనిసేవ దొరికిన జాలదా
చాలదా యికనేల నితర భూపాలకుల వేడ జాలనే సఖీ

చరణము(లు):

చాలదా మేలనుచు భవజాలమునఁ జిక్కి చాల బడల నింకేలనే సఖీ

ఆలుబిడ్డలను జాలితోఁబడి జాలిఁజెంద నింకేలనే సఖీ

యేలనింక మాటలేల నరసింహపాలకునిఁ గన జాల మేల నిది

యదుకులకాంభోజి - ఆట

పల్లవి:

నిద్దుర బుచ్చవే రాముని నీవు మంచి సుద్దులు చెప్పవే భామిని
ప్రొద్దు చాలపోయె రద్దు వలదిక నొద్దికతో చేరి ముద్దియరో నేడు

చరణము(లు):

కనకంపు తొట్లలోనను సొంపుమీరగ
వినయంపు మాటల మనసు రంజిల్ల జేసి

కెందమ్మి సుమముల చందము గేరుమో
మందము గలవాని సుందరీమణీ నీవు

శ్రీకరముగ నరసింహుని రక్షించు
పాకారి వినుతుని భద్రాద్రీశుని

యదుకులకాంభోజి - ఆది

పల్లవి:

ఇదిగదా సుదినమునకు మూలము ఇదిగదా

చరణము(లు):

ఇదిగదా బ్రహ్మాదుల కందని పదవి
యనుచు యోగులు ధ్యానింతురు

యాగ యజ్ఞ తపయోగములెల్లను
బాగుగఁజేయక భక్తి గొల్చుటకు

అరసి భక్తజనములు దినమును హృ
త్సరసిజమున భవహారమని కొల్తురు

ప్రేమ భద్రగిరి ధాముడైన శ్రీ
రాము డితడని రమియింతురు సదా

వాసిగ నరసింహ దాసునేలు కృపఁ
డాసి కంటి మిక ధన్యుల మైతిమి

యదుకులకాంభోజి - ఆది

పల్లవి:

ఎందుకే యీ వట్టి బాధలు - నీకెందుకే ఎందుకే బాధలఁ
జెందుచు నుండెద వందముగా మది - కుందవరద యన

చరణము(లు):

సందడిఁబడి భయ మందుచు నుండెద
వందముగా రఘునందను పదయుగ - మందునఁగల
మకరందముఁ గ్రోలక పందివలెను మదమంది తిరిగెద

ఇంద్రియములచేఁ - సందడి బడుచును - నిందు సుఖము లే
దని మును వినుచును ముందు జరుగువారలఁ దా గనుచును
పొందుగ హరి గోవింద యనవు నీ

కామాదులచేఁ గట్టువడుచు భువిఁ బామరజనముల
వేమరు వేడుచు - నేమము చెడి యముని - పురికి
నేగుచు రామ రామ శ్రీరామా యనవిక

చేరువయై మృత్యువు గనుపట్టగ దారా - పుత్రులు తమగతి
కేడ్వఁగ - వీరి శ్వాస కుత్తుక కెగఁదట్టగ -
నారాయణ నారాయణ యనవిక

వేరెవ్వరు దిక్కిఁక నీకును గల - వార మనుచు గర్వింపగ బోకనుఁ
జేరి తూము నరసింహునిఁ గూడియు -
దారిఁ దెలిసి శ్రీహరి హరి యనవిక

యదుకులకాంభోజి - ఆది

పల్లవి:

కరుణ యేదిరా రంగయ్యా నీ

చరణము(లు):

కరుణ యేదిర కమలామనోహర
శరణని జేరిన జేకొనవిక నీ

వేషధారి నటంచు దోష మెన్నెదవు నా
పోషకుడవు నీవె - శేషశయన నీ

తీరైన యుభయకావేరి మధ్యమున వి
హారము సల్పు వ - య్యారిరంగ నీ

గరిమతోడుత తూము - నరసింహదాస హృ
త్సరసిజ నిలయ శ్రీ - వరచితచోర నీ

యదుకులకాంభోజి - ఆది

పల్లవి:

పదరే సఖియలార మీరు పదరే చూతాము
సదయుడౌ రామునిపై పూలచెండ్లు వేతాము

చరణము(లు):

వెలది రామునిపైన బంతి వేయు వేళను
చిలుకలు కలకలమని చెలియ గూసేను

భామామణిపైన బంతి రాము డేయగ
కోమల పికములెల్ల గూయసాగెను

తాటంకములు గల తామరసాక్షి
నీటుగ రాముని బంతులాట చూతాము

ముత్యాలసరము లల్లాడ ముదితరాముఁడు
నిత్యానంద మొప్ప ఆడనేర్పు జూతాము

మీరి భద్రాద్రిని తూము నారసింహుని
జేరి ప్రోచు సీతాహృదీశ్వరుని జూడ

యదుకులకాంభోజి - ఆది

పల్లవి:

మనసా నీకీ దురభిమాన మేలనే
శ్రీవనమాలి చక్రధర వైకుంఠాచ్యుతా యనుటకు

చరణము(లు):

పరులను యాచించుమంటె పరుగులు పారెదవుగాని
హరినామస్మరణకు నీకాసక్తి పుట్ట దేమందు

కారుమాట లాడి ప్రొద్దు గడప జూచెదవుగాని
కమలాక్ష శ్రీనారాయణ కౌస్తుభాభరణ యనవు

ఆశాపాశములఁ దగిలి గాసి నీల్గెదవుగాని
కేశవ ముకుంద హృషీకేశ రమేశ యనవు

పొట్టకొఱకునై బహుంరట్టడి చెందెదవుగాని
గట్టిగా రవివంశతిలకు నెట్టయిన సేవింపలేవు

భారమింతైనలేక సంసారవాంఛల దిరిగేవు
నారసింహదాసవరద నారాయణ యన నేరవు

యదుకులకాంభోజి - ఆది

పల్లవి

శరణు భద్రశైల నాయకా - కావు కావు
శరధిగర్వదళన సాయకా

చరణము(లు)

కరుగదాయె నేమొ హృదయము
నన్నుఁ బ్రోవ గరుణ రా దిదేమి పాపము

పలుక వేమి సేయువాఁడను అన్నిటికినిఁ
బ్రాపు నీ వని యున్నవాఁడను

పామరులను జేర నంటిని నేఁడు నీ
పాదయుగముఁ జూపు మంటినీ

ఘోర సంసారవార్ధిని మునుగ లేక
కోరి మిమ్ము గొల్తు నంటిని

నారసింహదాస పోషక భక్త హృదయ
నలినమిత్ర శత్రుదూషక

యమునాకల్యాణి (సింధుభైరవి) - ఏక

పల్లవి:

కావేటిరంగా నను కానవేరా

అనుపల్లవి:

కావేటిరంగ నను గావుమనుచు వేడ
రావేమి సేతురా రాకుమారా

చరణము(లు):

కోమలాంగులెల్ల చామరలిడుచుండ
నా మొరాలింపవో కామజనకా

సేవకుఁడను నన్నుఁ జేకొనుమంటి నిక
నీవే గతియంటి - నీరజాక్ష

పాతకుఁడ నటంచుఁ బట్టు వీడెదవు నీ
చేత గాకున్ననేమి - సేతునో హరీ

జాల మేల నే నీపాలిటివాఁడ భక్త
పాలనలోల కృప నేలుకోర

కోరికతోడ తూము నారసింహదాసుని
జేరి రక్షింపవే మురారిశౌరి

యమునాకల్యాణి - ఆది

పల్లవి:

నారాయణ శ్రీమన్నారాయణ
నారాయణాచ్యుత నగధర
నారసింహానామా అనంత శౌరి

చరణము(లు):

పన్నగశయన సుప్రసన్న దీనుల
బ్రోవకున్నా విదేమి శ్రీమన్నారాయణ

నిన్నే నమ్మితినని యున్నవాడను
నన్ను మన్నింపవయ్య శ్రీమన్నారాయణ

ఎన్నడు పరుల వేడకున్న వాడను
నన్ను కన్నడ సేయకయ్య నారాయణ

మారకజన మేరుధీర పావకసమ
సుదర్శనధర శ్రీమన్నారాయణ

వేరే నీకన్న దిక్కు లేరని మున్నే
నిన్ను జేరితి శ్రీమన్నారాయణ

కోరిక లిచ్చి తూము నారసింహుని జేరి
కాచి రక్షించు శ్రీమన్నారాయణ

గానం: శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, కాకినాడ.

యమునాకల్యాణి - ఆది

పల్లవి:

రామ యిందాక యెందు బోయినావురా

అనుపల్లవి:

ప్రేమమీర నాముందర
యేమరుండ వైతివా కావు కావు

చరణము(లు):

మొలక నవ్వులమోమునఁ దిలకము మెఱయగ
గులుకును ముద్దుల పలుకులు - నేను వినను

కుంకుమరసము దుప్పటి - కుఱుచవిల్లు చేతఁ బట్టి
శంఖచక్ర ధారుడవై - పొంకముగా సొగసుమీరిన

బంగారు చెరగుల చీరలు - రంగుమీరగ దాలిచి యు
ప్పొంగుచు భద్రాచలంబున - సంగతిగ మాసీతను గూడుక

చందురు గేరుమోమున శ్రమ - బిందు కణములూరగా
మందహాసము మెఱయఁగా - ముని బృందము సన్నుతిసేయగా

శ్రీకరమైన మీపదములు - నరసింహదాసాహ్లాదములు
ప్రాకటముగ భవహరములు - శ్రీభద్రశైలాభరణములు

## హెచ్చరిక (రూపక)

శ్రీరామ జయరామ శ్రీసీతారామ - శ్రీరఘుకులసోమా శ్రితకామా

కస్తూరితిలకాంకితఫాలా మునిలోలా - ఘనకాంచనచేలా సుకపోలా

సరయూతీరవిహారా శరనిధిగంభీరా - సురరాజాచలధీరా నరవర

రఘువీరా రణశూరా రమణీయహారా - మఘవైరివిదారా సుకుమారా

వామాంకస్థిత సీతా సౌమిత్రి సమేత - కామారివినుతా ఘనలలితా

రంగా రిపుమదభంగా ఖగరాడ్తురంగా - సంగరహిత జనహృన్నీలభంగా

శ్రీభద్రాచలవాసా శ్రీ శ్రీనివాసా - శుభకర నిజదాసా నీశవాసా

వరగుణ సురనరసేవితచరణా భవహరణా - వరదరామదాసాశ్రితభరణా

వందిత సనకసనందా నందిత మునిబృందా - కుందరదన గోవిందా ముకుందా

శ్రీరామ జయరామ

గానం: శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, కాకినాడ.

రేగుప్తి (మోహన) - ఆది

పల్లవి:

రంగని సేవింపఁ గలిగెనమ్మ - వయ్యారి మోహన

చరణము(లు):

అంగన లిరువురు రంగుగఁ బదములు
హొంగుచునొత్త భుజంగ శయనుఁడగు

తీరుగ నుభయకావేరి మధ్యమున
మీరుచుఁ బ్రణవాకారుఁడైన శ్రీ

నాభికమలముల నవినజు నిడుకొని
స్వాభిమానమున జగములనేలెడు

ఉరమునందు సిరి మెఱయుచుండఁగను
శరణను భక్తులఁ గనుగొనుచుండెడు

చారుసప్తప్రాకార సువర్ణ హ
జారమునందు విహారకుడై శ్రీ

దొరి తూము నరసింహదాసునకు
గూరిమితో భవతారకుడైన శ్రీ

## రేగుప్తి - ఆట

పల్లవి:

రామరామ యందునో అప్పుడు వట్టి పామరమున నుందునో
కాముకుడ వటంచు గాలుని దూతలు కరుణమాలి నన్ను గష్టబెట్టెడువేళ

చరణము(లు):

జపము తెఱుగనైతి ఎన్నడు నిష్ఠ తపము సేయనైతిని
కఫవాత పైత్యాది కర్మములను జెంది
యుపమ లేక బుద్ధియూహ దిరుగువేళ

తనువు స్థిరము గాదని బుద్ధిని మున్నె దలచుకొననైతిని
ఘనమయిన తారకమను వర్ణాక్షరముల
మహిమచేతను బుద్ధి మమత దొలఁగి శ్రీ

దాన మెఱుగనైతిని యెన్నడునొక్క ధర్మ మెఱుగనైతిని
మానాభిమానము ల్మచ్చరింపగ నాత్మ
గానను దూతల గనువేళనైన శ్రీ

మనసు నిల్పనైతిని రాముసేవ మఱిగి యుండనైతిని
మరణకాలమునందు మమతజెందక సీతా
వరుని ధ్యానించుటకు స్థిరమైనమతి గల్గి

శరణుశర ణటంచును శ్రీరాముని చర్యలెల్ల వినుచును
ధరలోపలను తూము నరసింహదాసుని
ఆరసి ప్రోచెడు రఘువరుని నామది నిల్పి

రేగుప్తి - ఆది

పల్లవి:

ఏమఱకుమీ మనసా - శ్రీరాముని -
ఏమఱకుమీ మనసా

చరణము(లు):

ఏమఱకుమీ రఘు - రాముని శ్రీపద
తామరసంబులు దలచుచు సతతము

రాముని సుగుణోద్ధాముని భయదవి
రాముని జగదభిరాముని నిమిషము

కాలునిదూతలు గ్రమ్మువేళ నిను
గడతేర్పుటకు గతి యగు నామము

సూరిజనుల కాధారు లగుచు భువి
చారుతరంబగు తారకనామము

దేవదేవుడన తేజరిల్లి కడు
పావనుఁడగు శ్రీభద్రగిరీశుని

శ్రీకరముగ నరసింహదాసుని
జేకొని బ్రోచెడు శ్రీకరు నెద గని

వరాళి - చాపు

పల్లవి:

పోరే మీ యిండ్లకు ప్రొద్దునలేచి
రారే రాముని కొల్వకు

అనుపల్లవి:

పోరే ప్రొద్దుబోయె బోలతులార రఘు
వీరుని కథలెల్ల విన రేపొత్తురుగాని

చరణము(లు):

పదునాల్గు భువనములు పరిపాలనచేసి
నిదురలేక బడలి నిద్రించి యున్నాడు

సుందరాకారుడు సుప్తి జెందినాడు
సందడి గూడదు యిందువదనలార

నీలవర్ణుడు మల్లెపూల పానుపుమీద
ప్రాలు పాలికచేత బవళించియున్నాడు

భక్తవరులుగూడి పదములు పాడఁగఁ
బంకజ నాభుఁడు పవళించి యున్నాడు

అంతర్యమున మోహభ్రాంతిఁచెంది సీతా
కాంతనుగూడి యేకాంతమందున్నాడు

కోరికలర తూమునారసింహుని యింట
జేరి రాముడు శేషశయనుడై యున్నాడు

గానం: శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, కాకినాడ.

వరాళి - రూపక (ఆట)

పల్లవి:

రామసహాయ మెన్నటికో - భక్త -
కామునిదయ నాపై గలుగు టెన్నటికో

చరణము(లు):

శాంతము గలుగుటెన్నటికో - దుష్ట -
చింతలన్నియు బాయఁజేయు టెన్నటికో

హితమతి నుంచు టెన్నటికో - భక్త -
తతిఁగూడివసియించు తరుణ మెన్నటికో

పోషింపగలుగు టెన్నటికో - నన్నూ -
దూషించు వైరుల ద్రుంచు టెన్నటికో

కష్టము దీర్చుటెన్నటికో - నా -
యిష్టదైవము నీవై యేలు టెన్నటికో

నీసేవ గలుగు టెన్నటికో - భద్రా -
ద్రీశుని ధ్యానము చేయు టెన్నటికో

ఆనంద భరిత మెన్నటికో - తూము -
నరసింహదాసునిఁ బోచు టెన్నటికో

వరాళి - ఆది

పల్లవి:

అదిగో భద్రాద్రి - గౌతమి
యిదిగో చూడండి

చరణము(లు):

ముదముతో సీతా ముదితలక్ష్మణులు -
కదిసి కొలువగా రఘుపతి యుండెడి

అనుపమానమై యతి సుందరమై -
దనరు చక్రమున ధగధగమెఱసెడి

చారు స్వర్ణప్రాకార గోపుర -
ద్వారములను సుందరమై యుండెడి

పొన్నల పొగడల పూపొదరిండ్లను -
చెన్ను మీరగను శృంగారంబగు

కలియుగమందున గల వైకుంఠము -
నలరుచు నున్నది నయముగ మ్రొక్కెడి

శ్రీకరముగ నరసింహదాసునకు -
ప్రాపై యుండెడి ప్రభువు నివాసము

శంకరాభరణము (సారంగ) - ఆది

పల్లవి

నిన్ను జూచుభాగ్యము నా కన్నుల కెన్నటికో! రామ
సన్నుతామర ప్రసన్నరాఘవ యాపన్నరక్షణ పంకజలోచన

చరణము(లు)

యెందుఁ జూచినను సుందరమగు నీచందమె మది దోచు
మందహాస మునిబృందవికాస సనందనాది హృన్మందిరవాస

వేఁటచేసినను వేరుదిక్కికను యేరీ మహిలోన
వారిజాక్ష! వరవారణరక్ష సురారిదనుజశిక్ష కటాక్ష

నారసింహ సత్కవిదాసావనభరణ నాగరిపు హరణా
నారదాది మునిసేవిత చరణ నవరుచి శుభకర భవతరణా

శంకరాభరణము - ఆట

పల్లవి

పవళింప వేంచేయ సమయము రామ
పసిడి పాదుక లూని పడతి సీత కేలూని

చరణము(లు)

రసికజనులు గొల్వ రత్నపాదుక లూని
వసియింప వేంచేయు సమయము

ముసిముసి నగవుల మోహనాకారుఁడై
ముదమున వేంచేయు సమయము

దశరథాత్మజుఁ డిదె దయతోడ నరసింహ
దాసుని ప్రార్థన దద్దయుఁ జేకొని

శంకరాభరణము - ఆట

పల్లవి:

రామరామా యనవె - ఓమనసా శ్రీరామరామా యనవే

రామరామయనవె రక్షించుమనవె - కామాదులను ద్రుంచి కడతేర్చుమనవే

చరణము(లు):

అరిషడ్వర్గముల ద్రుంచి - యారింటిపై మించి

యరవి శ్రీరాముల - నాశ్రయించిన జాలు

శరణాగతుల నెల్ల - జేకొని బ్రోచెడు

వర రఘువీరుని - వర్ణింపుము సీతా

పరమదయాళుడై - పన్నగశయనుడై

పతితులనెల్ల జే పట్టి బ్రోచెడు సీతా

కరుణ గలిగి భక్త - వరదుడై భద్రాద్రి

పురమున నెలకొన్న - దొరకు నేమరక

కరివరదుడు తూము - నరసింహదాసు నే

మర కుండునట యింక - నరసి వేగమె సీతా

శంకరాభరణము - ఆట

పల్లవి:

రామా నీ వెందున్నవాడవో భక్తరాజి రక్షణమును బూనవో
సామరజనములు పండితజనములు - తామసజనములు తవిలి బాధింపగ

చరణము(లు):

నీసేవ నీపూజ నీనామస్మరణ నీపాదధ్యానము నిక్కమటంచు
(దు)డాసి భంగము సేయదలచి పిశాచములవలె నేడకొల్పగ
జూచి చూడకయున్న నెక్కడనె జాతు మెవ్వరు దిక్కు సీతా

పరగ ప్రహ్లాదద్రౌపదిదంతివరులు బలివిభీషణాది సద్భక్తవరులు
(దు) మరియు నారదప్రముఖులెల్లరు నరసి నీచరణాబ్జములు గని
తరముగాని భవాబ్ధిదాటుట దలచి నమ్మితి దారి దెలియదు

శుకశౌనకాది వాసుకి సనందాది ప్రకట యోధులు నిన్ను బ్రార్థించి మించి
(దు) యొకటి బహుసులభమని భాగవతపురాణ సుధాబ్ధి ద్రవ్వి
రకట నే నది గాంచి వాంఛను నాసచే దప్పిగొని చేరితి

కలయోనులను బుట్టి కర్మకాండమును జేసి కడముట్టకెల్ల
(దు) బలుపుగల దుఃఖములపాలై బడలి సద్గురుకరుణజేసి
సలలితాంఘ్రులు గాంచగోరితి సామి యింత పరాకికేటికి

దురితులలోఁగడు దుష్టుడనైతిని కరుణచే దాససంగతి గల్గి వడ నీ
(దు) భరముగల సంసృతిని విడి యీతరిని శ్రీనరసింహదాసా
ఖ్యరసిక జనములు నిల్ప ధన్యతగాంచితిని భద్రాద్రి శ్రీరఘు

గానం: శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, కాకినాడ.

శంకరాభరణము - ఆది

పల్లవి:

ఏమరకుమీ మనసా - రఘురాముని -
నేమరకుమీ మనసా

అనుపల్లవి:

ఏమరకుమీ రఘురాముని మృదుపద
తామరసంబులుఁ దలపున నుంచుము

చరణము(లు):

మొత్తముగా కఫ మెత్తి కుత్తుకకు -
హత్తినవేళను - హరిస్మరణము మఱి

పంచప్రాణములు పట్టి తీయుటకు -
మించి మృత్యువు - గనుపించు సమయమున

నమ్మికలేదిది - నాలుగు - దినముల -
బొమ్మలాట యనినమ్మి శ్రీరాముల

డాసినదూతల - వేసము - గని ధృతి
బాసి బెగడుతఱి భద్రగిరీశుని

దార పుత్త్రు లనుతలపు మఱచి తూము -
నరసింహుఁడెద నమ్మిన రాముని

శంకరాభరణము - ఆది

పల్లవి

నమోనమో దాశరథే నమోనమో

అనుపల్లవి

నమోనమో సుజనావనదీక్షా -
సుమసుత యమహిత - విమలకటాక్షా

చరణము(లు)

కుశిక సుతాధ్వర కుశలధురీణా -
వసుమతి సుమహిత వనరుహనయనా

అనుజ సతీయుత - అజభవసేవిత -
దనుజకులాంతక - దశముఖహరణా

వరభద్రాచలవాస విలాస -
ధరణి నారసింహ - దాస విలాస

శంకరాభరణము - ఏక

పల్లవి:

సందడి సేయవలదు రాకురే! సుందరులార!

చరణము(లు):

సందడి సేయవలదు శ్రీరఘు నందనుడు నేడు సీతా
మందయానతోడఁ గూడి పొందు సలుపుచున్న వేళ

ఇందువదనలార మీరు మంద మందమునను పాట
లుండి పాడనేల శ్రీ గోవిందుడు నిదురించువేళ

వేణు వీణానాద మిపుడు వెలదులార సేయవలదు
జాణుడై రామచంద్రుడు చెలియతో శయనించెను

నీరజాప్తకులునిఁ జేరి నారసింహదాసు డిపుడు
ధీరుడై పదములొత్తుచు గోరి కీర్తన సేయువేళ

శంకరాభరణము - చాపు

పల్లవి:

దారిద్ర్యుఁడని మా - సదనమునకు రావేమో తగునా జగన్నాథా
భూయశుఁడవు నీవు - భూమిలోనను విషమ
బుద్ధి నీకు లేదు పుణ్యాత్ముడ వీవు

చరణము(లు):

సితదంతిపైని భా - సితకోటి సూర్యులగతి మించు తేజమున
అతులిత విభవములంది తిరువీథుల యందు
న్నతి వేంచేయు గోవింద పరాత్పర

కరదీపికలు వేయుఁ గర మర్థితో గాంతి ఘనతిమిరము బాపగా
సరసతతో దేవ సతులు నాట్యముచేయ -
పురజనులెల్ల భాసురముగ గొల్వగ

భేరి మృదంగ కాహళ రవములు మ్రోయఁ జారు వింజామరలు
వీరి వైషవు లేయ మెచ్చిన శ్రీరామ -
తారకనరసింహ దాసపోషక నేడు

శహాన - ఆది (ఆట)

పల్లవి:

వరదునిఁ గంటినీ - కంచి వరదునిఁ గంటినీ
సురుచిరంబుగ భక్తాభీష్టవరదుడై వెలసిన

చరణము(లు):

పాండుఛత్రము మెఱయ నుభయ - పార్శ్వములను భాగవతులు
దండిగ వింజామరలు వీవ - దైవశిఖామణి వేంచేసెడు

యేపు మీరిన ఖగతురంగ మెక్కి వయ్యారిచూపు లలరగ
గోపురద్వారమునందు నమిత కోటి సూర్యకాంతితో వెలసిన

మకరకుండల యుగళము - మహిత రత్నకిరీటము
ప్రకటిత కౌస్తుభహారము - ప్రేమ గులుక బిరబిర వేంచేయు

కనకచేలము మెఱయుగ - కస్తూరి తిలకము జారగ
మనసు రంజిలజేయు కుసుమ - మాలికలెల్ల శోభిల్ల వేంచేసెడు

వాసిగ నరసింహదాస హృదయ - నివాసుడై భద్రాచలంబున
భూసుతా సహితుడైన రామునిపోడిమి దాల్చి పొందుగ వేంచేయు

శహాన - ఆది / సౌరాష్ట్ర - ఆది (ఆట)

పల్లవి:

వినవే శ్రీరాముని కథలు - నోట
ననవే - శ్రీరాముని కథలు

అనుపల్లవి:

వినవే రాముని కథ - వీనుల నిండను
మనుజాధముల వేడు - మాట లుడిగి నేడు

చరణము(లు):

అనిశము పొట్టకై యార్తితోడ నీవు
పనిబూని తిరిగిన - ఫలమేమి గంటివే

విషయాదులను గూడి - విఱ్ఱవీగుచు నీవు
విష మమృత మని గ్రోలి - వెఱ్ఱివై తెలియక

పనిలేనిచోటను పనులు కల్పనచేసి
శునకమువలె తిరిగి - చొప్పెరుగవైతివి

వాసిగ భద్రగిరీశుని దాసాను
దాసులతో గూడి - తలపు లుడిగి నీవు

సురుచిరముగ తూము నరసింహదాసుని
వెఱపింపఁ బోక వివేకముతో నీవు

శుద్ధసావేరి - ఆట

పల్లవి:

వనజబాంధవ వంశ - వార్ధిసోముని రఘువరుని జూతము రారె
(దు) ఘనముగ దేవతలు పొగడఁగ - కమలములరుచి మించుపదములు
కరుణతో భద్రుని శిరంబున గదియఁ జేసి ధరను వెలసిన

చరణము(లు):

దశరూపుఁ డిదె నేఁడు దశరథ తనయుఁడై దశ దిశలను బ్రోవ దశముఖు మర్దించి
(దు) విశదముగ త్రిదశులు విరించియు పశుపతియు కుంభజవశిష్ఠులు -
కుశికతనయుఁడు లోనుగాగల కోవిదులు గొనియాడ వెలసిన

తండ్రి మాటకునై దండకాటవి కేగి - గండు మీరిన రిపుల ఖండించి మౌనుల
(దు) నిండు వేడుక లొందఁ జేసియఖండ దీవెనలందుకొని
భూ మండలంబున దీనజనులను - మెండుగా రక్షింపఁ దలచిన

ధీరుఁడై రాజకుమారుఁడై మన్మథా - కారుఁడై త్రిజగదాధారుఁడై వారక
(దు) సూరిజన మందారుఁడై దరిఁజేరి శ్రీనరసింహదాసుని
కూరిమితో బ్రోవంగ - ధర కోసలాధిపుఁడై చెలంగిన

శ్రీ - ఆట (చాపు)

పల్లవి:

పవళించెనమ్మా! శ్రీరాములు! పవళించెనమ్మా!

అనుపల్లవి:

పవళించినాడమ్మ పన్నగాధిపు పైని
పంకజనాభుఁడు పడతి సీతను గూడి

చరణము(లు):

ముంగురులును జార ముసిముసినగవుల
ముచ్చటలాడుచు ముద్దుల మాతండ్రి

తళ్కు కస్తురిబొట్టు కులుకుచు నుండగ
దాసుల హృదయ నివాసుడై నేడిదె

వాసిగ భద్రాద్రి వాసుని సన్నిధి
దాస వరదరామదాసుఁడు గొల్వగ

శ్రీ - ఆట

పల్లవి:

పవళింపవయ్యా! రామయ్య! పవళింపవయ్యా!

అనుపల్లవి:

పవళింపుమీ శేషపర్యంకమందున
కవగూడి సేవక గణములు గొల్వగ

చరణము(లు):

సొంపైన యువిదలగుంపున వీణావా
యింపు లాలింపుచు నింపొందుసతి గూడి

చిలుకల కొలుకులు కులుకుతియ్యని ముద్దు
పలుకు లాలింపుచు పణతి సీతను గూడి

తిరముగ సాకేత పురమున నెలకొని
నరసింహదాసుని నరసిప్రోచెదుస్వామి

సావేరి - ఆది

పల్లవి:

నేడు గదా రఘురాముని పదములు చూడగల్గె మనకు చూడఁ
జూడఁ దొలిజన్మ ఫలంబని చేడియ నామది వీడఁగ దోచెనో

చరణము(లు):

రాగాదులు విడనాడి మనమునను - యోగులు గొలిచిన యోగ్యమేమో భా -
గీరథి గన్న భాగ్యముననే హరి -భక్తుల సేవకుఁ బాత్రుడ నగుటనో

ఈమహిలో నా మునుజన్మంబున నేమి దానముల నిచ్చితినో
సాముల గన్గొని సాగి నమస్కృతు లేమయినఁ జేసితి నేమొ యాఫలమున

కారులు పల్కక కడువేడుకతో - గోరి హరిని మది గొలిచిన ఫలమొ -
ధారుణి నరసింహదాసుడనుచు - పేరు ప్రతిష్ఠకు బెట్టుకొన్నందుకు

సురట - ఆట

పల్లవి:

పయనమై యున్నాను శ్రీరాముల పాదసన్నిధికి
పయనమై యున్నాను పరమ భాగవతుల
పాదాబ్జములు మనఃపద్మమందుఁ గొల్చి

చరణము(లు)

కామక్రోధాదులు ఖండించి మనమున
రామనామామృతరసము గ్రోలుచు నేడు

ధరలోని శ్రీభద్రగిరి రాఘవులయందు
గురినిల్పి కదురుగ కృపవశమున

వాసిగాను తూము నారసింహదాసుఁ
డనగ భవపాశము లిటు జిమ్మి వేవేగ

సురట - ఆది

పల్లవి:

ఇంతనెనరు గలిగిన దైవము లేక నెవ్వరు ఓరామా
వింతగదా బహువేడుకతో నా
చెంత నిలిచి భయ మంత బాపితివి

చరణము(లు):

పగలు రాత్రులును బదిలముగా నీ భక్తజనులవెంట
తగిలి యుందువని ధరలోపల మును
మిగుల వింటి నే డిదె మిముఁ గంటిని

దీనదయాళుఁడని విన్నందుకుఁ దెలిసెగదా నేడు
మానసమున నీమహిమ యెఱుంగని
మత్తుఁడ నను బహుమానించితివి

వరభద్రాచలనిలయా భవభయహరణ సదయహృదయా
పరమ దయాకర పంకజాక్ష తూము
నరసింహావన నారదాదివినుత

(మంగళహారతి) సురట - ఝంప

పల్లవి

అంగజజనక సారంగనయన నీకు మంగళం జయమంగళం

అనుపల్లవి

మునిజనములకు జీవనమనదగు పా
వనమైన నీ పాదవనజములకు

చరణము(లు)

వనజముననె నాల్గుముఖముల బాలుని
కనుగొన్న నీనాభికంజమునకు

అందముగాను యాయిందిర కిరవైన
సుందరమైన పూదండ యురమునకు

సొగసైన కస్తూరిచుక్క వాసనలీన
తొగరేని దెగడు నీనగుమోము దమ్మికి

సురటి - ఆది / జంగల - ఆట

పల్లవి:

దాశరథితోడ సరిదైవ మేదే - మన -
దాశరథితోడ సరిదైవ మేదే
దాసులనుఁ బ్రోవఁ దలి దండ్రి క్రియనొప్పు, మన

చరణము(లు):

గాసి బడి వేడినను డాసి కడతేర్పుటకు
వాసి గలిగున్న రవివంశ భవుడైన, మన

మీరి కాకాసురుఁడు చేరి యపరాధినని
కోరి శరణన్నం గడతేర్చిన దాత, మన

వారినిధిగర్వ మొకసారి బాణంబునను
జార బుచ్చిన దయావారిధియగు, మన

వింతగను వార్ధి నొక గంతున దాటిన హను
మంతు నేలిన బలవంతుడైనట్టి, మన

రావణునితమ్ముం డొగి కావుమని వేడినను
పావనుని జేసి సంభావ్యుడైనట్టి, మన

కూరిమితో భద్రగిరిఁ జేరి నరసింహాంలను
వారకను బ్రోచు రఘువీరు డైనట్టి, మన

సురటి - ఆది

పల్లవి:

పోయివత్తు నటవే - ఓ జననీ - పోయివత్తు నటవే
పోయివత్తు నటవే - పొందుగ నీదయ - బాయకయుంచవె బంగారుతల్లి

చరణము(లు):

కన్నతల్లివి కానుపుపై భ్రమ - యున్నకతన మదిఁ జిన్నబోకుమిక

రామునితో నను బ్రేమనేలుమని - వేమారు దెల్పెడు విధము నీదెకద

తల్లడిల్లె నా యుల్లము నీకృప - జల్లవె నాపై జల్లనితల్లి

వర భద్రాచలమున శ్రీరఘువరునకు - సతివై మెఱసినచక్కని తల్లి

స్థిర మతితో నరసింహదాసునకు - సిరు లొసగార్చెడు కరుణాకరి నే

సురటి - చాపు

పల్లవి:

నీకు నాకు దంటలే శ్రీరామ - నిన్ను విడిచిపోనులే
నీకు నాకు దంటగాక యీ భువిలోన ననేకులు గల రైతే నాకేమి పని యిక

చరణము(లు):

పతితుడ నేను పావనుఁడ వీవు - నాకు
గతి నీవు నే నీకు నతికూర్మి దాసుఁడ

శరణాగతత్రాణ శపథపరుడ వీవు
శరణని వేడెడు చతురుఁడను నేను

కారుణ్యనిధి వీవు కఠినచిత్తుఁడ నేను
భారకుడవు నీవు పాత్రుఁడ నేను

దాతవు నీవు దాసుఁడ నేను - బ్ర
ఖ్యాతిపరుడ వీవు భీతాత్ముఁడ నేను

కూరిమితో భక్తోద్ధారకుడవు నీవు
నారసింహాఁడను నామధేయుడ నేను

సౌరాష్ట్ర - ఆది

పల్లవి:

ఇంకా సంసారముతోఁ బొందేలా - శ్రీరాముని దలచక

అనుపల్లవి:

ఇంకా సంసృతి పంకములో యమ
కింకరులకు బహుకొంకులు దలచితి

చరణము(లు):

దారపుత్రులు తల్లిదండ్రులును
రారు నీకు మఱి దారి చూపుటకు

ధనముకై తన తను వమ్మియు మది
ఘనదుఃఖములను గాంచి యలసితిమి

నేటివఱకు బహుకోటి జన్మములు
సూటి దప్పి పరిపాటి గాంచితిమి

బంధుజనమ్ముల బంధకములఁ బడి
దంధనమున మదిఁ దలపక చెడితిమి

లోకవార్తలకు లోనై తిరిగి వి
వేకము మరచితి వీకతనమ్మున

దొరలకు దొరయై ధరణిజపతియై
మెఱసిన శ్రీరఘువరునిఁ గొల్వకను

వాసిగ భద్రగిరీశుఁడు నరసింహ
దాసుని బ్రోవను దయ గలిగున్నా

సౌరాష్ట్ర - ఆది

పల్లవి:

ఏదిరా నీదయ రాద నాపై

అనుపల్లవి:

ముదముగదుర మృదుపదములు నామది
సదయత వేడితి సామజవరద

చరణము(లు):

ప్రేమతో జూడర స్వామి పరాకేలర
రామా యని నే వేమరు మొఱలిడ
కామిత మొసగవె కాంచనచేలా

యేలర యీచల మేలర నాతో
మేలురా న న్నేలుటిదే జాలురా శ్రీసీతాలోలా

వాసిగ వరదరామదాస వికాస
ఆశ శ్రీనివాస భద్రాచలదాస మానసాభితోషా

సౌరాష్ట్ర - రూపక (ఆట)

పల్లవి:

భజనఁజేసే విధము తెలియండి - జనులార మీరు
నిజము గనుగొని మోదమందండి

అనుపల్లవి:

భజనఁజేసే విధము దెలియక -
నిజముగా హరిభక్తులనుకొని మద
గజముఁ దెగవ్రేయలేకయు -
సుజనులని తిరుగంగ నేలను

చరణము(లు):

వారు వీరని యెంచబోకండి - నరులార మీరు
నోరు చచ్చినవారు కాకండి
వారు వీరని యెంచుటెల్లను
సారము లేనట్టి హీనత
పౌరుషులకే గాక పుణ్య
ధారి కథలం దేమి యున్నది?

జ్ఞాను లనుకొని యెగసి పడకండి - జనులార తత్త్వ
జ్ఞానమందే మనసు నిలపండి
జ్ఞాను లనుకొని యెగసిపడి య
జ్ఞానములు పైఁ బెట్టుకొనినను
మానసంబునఁ బుట్టి చచ్చియుఁ
బూని మరి జన్మింప వలయును

ఝూట మాటలాడఁ బోకండి - నరులార కలియుగ
నాటకములోఁ జిక్కబోకండి
ఝూట మాటలాడి పొట్ట
కూటికి వేషములు దాల్చక
మాటికి యమబాధలచేఁ
గాటికి బోవంగ నేటికి

మూలస్థానముఁ దెలిసి బ్రతుకండి - జనులార మీరు
మేలిమిగ శ్రీహరిని వెదకండి
మూలస్థానముఁ దెలిసి మీలో
జాలగా వెలిగేటి జ్యోతిలో
లీలమై వెలుగొందు బాలుని
నీలమధ్యమునందు దలచుక

ధరను శ్రీనరహరిని గొలువండి - జనులార మీరు

[illegible]

వరకవిత్వము సార మనుకొని